



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 55, పేజీలు - 08

ఆదివారం, జూన్ 23, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





### ఏపీ స్పీకర్‌గా అయ్యన్న
## బాధ్యతల స్వీకరణ

- తొలిరోజే స్పీకర్ అయ్యన్న సంచలనాలు
- జగన్ కు షాకులు - ఛానళ్లపై బ్యాన్ లిస్ట్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో అసెంబ్లీ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన చింతకాయల అయ్యన్నపాత్రుడు తొలిరోజే డ్యూటీ మొదలుపెట్టేశారు. శుక్రవారం స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన్ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు అభినందించారు. వైసీపీ శనివారం సభకు రాకపోవడంతో మిగతా సభ్యులు మాత్రమే కొత్త స్పీకర్ అయన్నపై మాట్లాడారు. అనంతరం

6లో ▶

### దక్షిణాదిన చాపకింద నీరులా
## విస్తరిస్తున్న బీజేపీ

- కమల వికాసానికి పునాదులు గట్టిగా పడ్డాయా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీని ఉత్తరాది పార్టీ అంటారు. దక్షిణాదిన కూడా విస్తరించాలని బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఎన్నికల్లో చాలా వరకూ ముందడుగు వేసింది. వచ్చే ఎన్నికల నాటికి కొన్ని రాష్ట్రాలను కమ్మేసినా ఆశ్చర్యం లేదన్న ఫలితాలు వచ్చాయి. సీట్ల పరంగా మాత్రమే కాదు ఓట్లు పరంగా కూడా. నిలకడగా పెరుగుతున్న బీజేపీ ఓటు బ్యాంక్ దక్షిణాదిలో ఆ పార్టీ పవర్ గా మారుతోంది. గతంతో పోలిస్తే ఈ సారి సీట్లు పెద్దగా పెరగలేదు కానీ ఓట్లు మాత్రం ఊహించని విధంగా పెరిగాయి.

**దక్షిణాది రాష్ట్రాల్లో ఊహించని విజయాలు సాధించిన బీజేపీ**

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చూస్తే మొత్తంమీద బిజెపికి యూపీ, మహారాష్ట్రతో పాటు కొన్ని రాష్ట్రాల్లో ఎదురు దెబ్బ తగిలింది. కేవలం 240 స్థానాలు మాత్రమే తెచ్చుకోగలిగింది. 2014, 2019 ఎన్నికలలో వచ్చిన ఫలితాలను చేరుకోలేకపోయింది. నరేంద్ర మోడీ ఇప్పుడు నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించాల్సి వచ్చింది. ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి తీవ్రంగా నష్టపోయింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలోనూ దెబ్బతిన్నది. కానీ ఒడిషాలో బిజెపి మున్నెన్నడూ లేని విజయాలు సాధించింది. 21 లోక్‌సభ స్థానాలలో 20 తెచ్చుకోవడమే గాక మొట్టమొదటి సారిగా అక్క ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. ఇక ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ క్రమంగా బలపడుతోంది. సీట్ల వారీగా చూసినప్పుడు బిజెపి ఈ ప్రాంతంలో పెద్ద పురోగతి సాధించినట్టు కనిపించకపోవచ్చు. ఎందుకంటే అయిదు దక్షిణాది రాష్ట్రాలలో కలిపి దానికి 2019లో 29 సీట్లు వస్తే ఇప్పుడు 2024 లోనూ ఆ సంఖ్య పెరిగింది లేదు. కానీ రాష్ట్రాల వారీ పరిస్థితులు, ఓట్ల వాటా బాగా లోతుగా విశ్లేషిస్తే ఓట్ల శాతం గణనీయంగా పెంచుకుంటూ వెళ్తోంది.

**దక్షిణాది రాష్ట్రాల్లో క్రమంగా పెరుగుతున్న ఓట్ల శాతం**

తెలంగాణలో బిజెపికి 2019లో నాలుగు సీట్లు, 19.45 శాతం ఓట్లు రాగా 2024 ఎన్నికలలో ఆ సంఖ్య రెట్టింపై 8 సీట్లు గెలవగలిగింది. ఓట్ల వాటా కూడా గణనీయంగా 35.19 శాతానికి పెరిగింది. బిఆర్ఎస్ ఓట్ల వాటా దారుణంగా పడిపోవడం బిజెపికే మేలు చేసింది. కర్ణాటకలో బిజెపికి కొంత బలం పోగొట్టుకున్నది. కానీ ఓట్లు కోల్పోలేదు. 2019 ఎన్నికలలో అది 25 సీట్లు 51.38 శాతం ఓట్లు

6లో ▶

### ఇక లేటుకు
## రేటు

- కరోనా వ్యాప్తితో బయోమెట్రిక్ హాజరులో మినహాయింపు
- కార్యాలయానికి నిర్దేశిత సమయానికి రావాలని అల్టిమేటం
- హాజరును పర్యవేక్షించాలని సీనియర్ అధికారులకు ఆదేశం

6లో ▶



### 24న ఏపీ కేబినెట్
## మొదటి భేటీ

- సంచలన నిర్ణయాలుంటాయా.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించింది. తొలి కేబినెట్ భేటీని 24వ తేదీన నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యతలపై సీఎం చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు దిశానిర్దేశం చేయనున్నారు. హామీల అమలు, రాజధాని, పోలవరం నిర్మాణాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. మొత్తం 8 శాఖలపై శ్వేతపత్రాల విడుదలకు ఈ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



**ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రధానంగా చర్చించనున్న కేబినెట్**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రత్యేకంగా కేబినెట్ చర్చించనున్నట్టు సమాచారం. ఇప్పటికే ఏపీకున్న అప్పులపై కొత్త ప్రభుత్వం ప్రాథమిక సమాచారం తెప్పించుకుంది. రూ. 14 లక్షల కోట్లపైగా ఏపీకి అప్పుల భారం ఉందని ప్రభుత్వానికి సమాచారం వచ్చినట్లుగా అధికారవర్గాలు చెబుతున్నాయి. ఈ అప్పులను ఎలా తెచ్చారు ఎలా ఖర్చు పెట్టారు ఆ నిధులన్నీ ఏమైపోయాయన్నదానిపై కేబినెట్ సుదీర్ఘంగా అధికారుల వద్ద నుంచి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వ్యవహారాలపై విచారణ చేపట్టే అంశంపై కేబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**ఐదేళ్లలో జరిగిన విధ్వంసం ప్రజల ముందు ఉంచే అవకాశం**

6లో ▶

## చంద్రబాబుతోనే పోటీ

- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ఏపీ సీఎం చంద్రబాబు గురించి ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ప్రస్తుతం చంద్రబాబుతో అభివృద్ధి లో పోటీ పడే అవకాశం తనకు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగం లో సాధించలేనిది ఏమీ లేదన్నారు. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటుతో దేశంలో సంకీర్ణ రాజకీయాలకు పునాది వేశారన్నారు. హెల్త్ టూరిజం హబ్ లో బస్వతారకం ఆస్పత్రికి స్థలం కేటాయిస్తామని నందమూరి బాలయ్యకు రేవంత్ హామీ ఇచ్చారు.**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో ఇండో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగంలో హెల్త్ టూరిజం హబ్ గురించి ప్రకటించారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుందని వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్ కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు

6లో ▶

### సింగరేణిని రక్షించాల్సిన
## బాధ్యత కేంద్రానిది

- కార్మికుల కష్టాలు నాకు తెలుసు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల కష్టాలు తనకు తెలుసునన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని గుర్తు చేశారు. దీనిని కాపాడే బాధ్యత కేంద్రానికీ ఉందన్నారు. సింగరేణి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం,

6లో ▶

### రాంగ్ రూటులో
## వెళ్తున్నారా.?

- అయితే మీరు డైరెక్టుగా జైలుకే

6లో ▶



### నిరుద్యోగ సమస్యలపై
## హరీష్ లేఖాస్త్రం

- టార్గెట్ రేవంత్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రూప్స్ అభ్యర్థుల, నిరుద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన పోస్టులకు నియామక ఉత్తర్వులు అందించడం తప్ప, ఇప్పటివరకు కొత్త పోస్టులను భర్తీ చేయలేదన్నారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగుల ఆందోళన, ఆవేదనను కాంగ్రెస్ ప్రభుత్వం అర్థం చేసుకుంటుందని

6లో ▶



## పాలనలో 'పవనిజం'

- కూతురు కనిపించడం లేదంటూ ఓ కన్నతల్లి ఆవేదన
- యాక్షన్‌లోకి డిప్యూటీ సీఎం - ఆన్ ది స్పాట్ సొల్యూషన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి వరుస సమావేశాలు, సమీక్షలు నిర్వహిస్తూ అధికారులను ఉరుకులు పరుగులు తీయిస్తున్నారు. ఇక శనివారం అసెంబ్లీకి వచ్చిన పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారిగా అసెంబ్లీలో ప్రసంగించారు. స్పీకర్ ఎన్నిక తర్వాత అయ్యన్న పాత్రుడిని ఉద్దేశించి పవన్ మాట్లాడారు. ఆ తర్వాత ఏపీ శాసనసభ నిరవధిక వాయిదా పడింది. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు పవన్ కళ్యాణ్. అక్కడ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యాలయంలోకి వెళ్తూ జనవాణి కేంద్రంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలను చూసిన డిప్యూటీ సీఎం కాన్వాయి ఆపి వారితో ముచ్చటించారు. రోడ్డుపైనే కుర్చీవేసుకుని వారి బాధలు విన్నారు. ఈ క్రమంలోనే భీమవరానికి చెందిన ఓ మహిళ తన కుమార్తె కనిపించడం లేదంటూ పవన్ కళ్యాణ్ ఎదుట తన గోడు వెళ్లబోసుకుంది. విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తెను ప్రేమ పేరుతో ట్రాప్ చేశారని వాపోయింది.



మైనర్ అయిన తన కూతురు గడిచిన తొమ్మిది నెలలుగా కనిపించడం లేదంటూ కన్నీరుమున్నీరుగా విలపించింది. తన కూతురు కనిపించకుండా పోయిన విషయమై మాచవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పోలీసులకు తమ కూతురు జాడ తెలిసినా కూడా పట్టించుకోవడం లేదంటూ పవన్ కళ్యాణ్ వద్ద మొరపెట్టుకుంది. దీంతో ఆ మహిళ బాధను పూర్తిగా విన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మిస్సింగ్ కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించారు. ఆ వెంటనే మాచవరం సీఐకు ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. మిస్సింగ్ కేసు మీద చర్యలకు పవన్ ఆదేశించారు. అనంతరం పార్టీ నాయకులను, బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే

6లో ▶

## జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం

- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం
- సెక్షన్ 73 కింది విధించే జరిమానాలపై చర్చ
- ఒకే పన్నుపై రాష్ట్రాలు ఏకతాటిపైకి వచ్చి అంగీకరించాలని సూచన
- పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీలోకి తీసుకురావడానికి కేంద్రం కట్టుబడి ఉందని వ్యాఖ్య
- ఇప్పుడు రాష్ట్రాలు పన్నురేటుపై నిర్ణయం తీసుకోవాలని వ్యాఖ్య

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం ముగిసింది. దీనికి సంబంధించిన వివరాలను నిర్మలా సీతారామన్ వెల్లడించారు. సెక్షన్ 73 కింద విధించే జరిమానాలపై ప్రధానంగా చర్చించినట్టు వెల్లడించారు.

6లో ▶



# పెద్దపెల్లి జిల్లాలోనిఅన్ని శాఖలను సమన్వయం చేస్తూ అభివృద్ధి పథంలో నడిపించాలని కలెక్టర్ కు విన్నపం.

**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలో అనేక అసమానతలు రుగ్మతలు పొంచి ఉన్నాయి సార్ పరిపాలన విధానంలో మార్పులు తీసుకొని వస్తారని ఆశిస్తున్నాము. సిరి వెలుగులు విరజిమ్మే సింగరేణి బొగ్గు గనులు ఉన్నాయి .ఇంటింటా, వీధి వీధినా, గ్రామ గ్రామాన వెలుగులు నింపే ఎన్టిపిసి ఉంది. వ్యవసాయానికి అనుగుణ్యంగా ఉండే గోదావరి ప్రవహించే భూభాగం ఆవరించి ఉంది దానికి అనుగుణంగా సారవంతమైన నేలలున్నాయి. మానవ వనరులు ఖనిజ సంపదలు గల బంగారు పంటలు భూములు ఉన్నాయి. ఈ జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకులాలు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలు ,మైనార్టీ గురుకులాలు, సాధారణ గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు, ఆదర్శ పాఠశాలలు ,కస్తూరిబా పాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు ,డిగ్రీ కాలేజీలు, ప్రైవేట్ రంగంలో కూడా అనేక కళాశాలలో, పాఠశాలలు ఉన్నాయి. విద్య పేద ప్రజలకు అందుబాటులోకి వచ్చినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది , కూడా వీటి పైన పర్యవేక్షణ లేకుండా అధికారులు నిరంతర పరిశ్రమ చేయవలసిన అవసరము ఎంతైనా. ఉంది విద్యా విధానం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజ హితం శ్రేయస్సుకోసం మానవ విలువలకు ఉపయోగపడే మార్గంలో సత్య అన్వేషణ పరిశోధన మార్గంలో బోధన జరిగినట్లయితే పెద్దపెల్లి జిల్లా ప్రగతి మార్గంలో నడుస్తుంది. విద్యార్థిని విద్యార్థులు సత్ప్రవర్తనతో క్రమశిక్షణతో సక్రమమార్గంలో నడవడానికి ఉపాధ్యాయుల భాగస్వామ్యం చాలా అవసరం. ఎందుకంటే కాయ కష్టం చేసే వాళ్ళు ప్రభుత్వ పాఠశాలలకు కళాశాలలకు నమ్మకంతో పంపిస్తున్నారు. ఉపాధ్యాయులు, మంచి అధికారులు విద్యార్థుల ప్రగతి కోసం పనిచేస్తున్నార? వాళ్లు బతకడం కోసం పని చేస్తున్నారా? నుటికో కోటికో అక్కడక్కడ మంచి గురువులు ఉన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు, అధ్యాపకులు లెక్చరర్లు ఆల్రౌండ్ డెవలప్ అయింది అయినప్పుడు సమాజ హితం జరుగుతుంది. అనేక అసమానతలను దురాచారాలను రూపుమాపి మానవ విలువలు గల విద్యను అందించినప్పుడు మాత్రమే జిల్లా సర్వతోముక అభివృద్ధి సాధిస్తుంది. ప్రభుత్వ పరిపాలనలో ప్రభుత్వ అధికారులు బాధ్యతయుతంగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది .ఎలా అంటే పోలీసు వ్యవస్థ యువతను గాడిలో పెట్టే బాధ్యత పోలీసుల పైన ఎంతైనా ఉంది. చట్టాల పైన అవగాహన కల్పించుకుంటూ ప్రజలతో మమేకమై సమాజాభివృద్ధికి తోడ్పడాలి. అలాగే రెవెన్యూ వ్యవస్థ భూ బకాసురులకు వత్తాసు పలకకుండా వ్యవహరించవద్దు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సేవ పారదర్శకంగా తీసుకొని వెళ్ళాలి విద్య వ్యవస్థ నిరంతరం పర్యవేక్షణతో కొత్త బోధన పద్ధతులను ఉపయోగించి పుంకాను పుంకాలుగా కొనసాగించాలి. అంగన్వాడి వ్యవస్థ పిల్లలకు పునాదిరాయిగా ఉండాలి వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలపై నకిలీ ఎరువులపై కొరడా జులిపించాలి. నగర పంచాయతీ పురపాలక సంఘాలలో గ్రామపంచాయతీలలో అధికారులు పారిశుద్ధ్య పరిరక్షణ కోసం ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎంపిక చేయాలి. అధికారులు ప్రజల సమన్వయంతో ప్రభుత్వపాలన కొనసాగించవలసిన బాధ్య అధికారులకు ఎంతైనా ఉంది .యువత చెడు మార్గంలో పోవడానికి పర్యవేక్షణ లోపం అధికారులు బాధ్యతగా వ్యవహరించడం లేదు. ఎందుకంటే ప్రజలు ఇచ్చే పన్నుల రూపంలో అధికారులు సేవా రుసుం రూపంలో పొందుతున్నారు. ప్రజల బాగోగులు ఆలోచించడం. లేదు ఎవరికి అర్థం కావడం




లేదు. యువత అత్యాచారాలకు మానభంగాలకు ఎన్నో వ్యసనాలకు. ఎన్నో ఘోరాలకు అకృత్యాలకు పసితనములోనే జీవితం శిధ్రం అవుతుంది. వీటికి కారణాలు తల్లిదండ్రుల పెంపకమా ప్రభుత్వ పైపల్యామా ప్రభుత్వ చట్టాలు మానవ విలువలతో కూడిన విద్యా బోధన ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా.! ఎవరి వైఫల్యంతో పెద్దపెల్లి జిల్లాలో అక్కడక్కడ అనేక దుర్ఘటనలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడం ఎవరి బాధ్యత జిల్లాలో పరిపాలన అధికారులు దాదాపుగా 60 శాఖలు ఉంటాయి వాటి పనితనం మెరుగుపరచనంత కాలం మొక్కుబడిగానే పనికిమాలిన జిల్లాగా తయారవుతుంది. మీరు సాయి శక్తుల జిల్లా అభివృద్ధిని భుజస్కందాలపై వేసుకొని ప్రగతి మార్గంలో నడిపిస్తారని,తీసుకొని వెళ్తారని ప్రజలు ఆశిస్తున్నారు .

# 2024 -25 విద్యా సంవత్సరమునకై మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని నాలుగో తరగతి చదువుతూ క్రీడలలో ఆసక్తి ఉన్న విద్యార్థులు మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డు ఆధార్ కార్డు స్టడీ సర్టిఫికెట్ లతో 24 -6-2024 ఉదయం 10 గంటలకు సకాలంలో ఎంఈఓ గారి ఆదేశాలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంథని నందు హాజరై క్రీడా విభాగం కోఆర్డినేటర్ కొమ్రోజ్ శ్రీనివాస్ కి రిపోర్ట్ చేయవలసిందిగా కోరనైనది ఈ క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు జన్మ తేదీలు 1-9-2015 నుండి 31-08-2016 ఈ సంవత్సరాల మధ్యలోజన్మించిన వారు అర్హులు 24-6-2024 ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు తేదీ 27-6- 2024 మరియు 28-06-2024 తేదీలలో జిల్లాస్థాయి పెద్ద పెల్లిలో జరిగే ఎంపికలలో మంథని మండలము నుండి పాల్గొంటారని తెలియజేయడం జరిగింది ఇట్టి సదవకాశాన్ని మంథని మండలంలోని విద్యార్థులందరూ ఉపయోగించుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని క్రీడా విభాగం సమన్వయకర్త కొమ్రోజ్ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

# మాదాపూర్ లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా పట్టివేత

## - ట్రావెల్స్ ద్వారా డ్రగ్స్ సరఫరా

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా డ్రగ్స్ ముఠాలు మాత్రం తమపని తాము చేసుకుపోతున్నాయి.డ్రగ్స్ సరఫరాదారులు అనునిత్యం ఎక్కడోచోట సప్లై చేస్తూనే ఉన్నారు. తాజాగా మాదాపూర్ లో ట్రావెల్స్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తిని నార్కొటిక్స్ పోలీసులు పట్టుకున్నారు.సాయిచరణ్ అనే పాత నేరస్తుడు బెంగుళూరు నుండి డ్రగ్స్ కొనుగోలు చేసి రాజేశ్వరి ట్రావెల్స్, జీవీఆర్ ట్రావెల్స్,స్టార్ట్ ట్రావెల్స్, చెర్రీ ట్రావెల్స్ ద్వారా హైదరాబాద్, నెల్లూరు, విజయవాడ,రాజమండ్రి, వైజాగ్ లలో ఉన్న వ్యాపారవేత్తలకు డ్రగ్ సరఫరా చేస్తున్నాడు.
ఇతని కస్టమర్లలో నగరానికి చెందిన సుమారు 50 మంది వ్యాపారవేత్తలు ఉన్నట్లు తెలుస్తుంది. పక్కా సమాచారంతో బెంగుళూరు నుంచి హైదరాబాద్ కి డ్రగ్స్ తీసుకొస్తున్న సాయి



చరణ్ ని శనివారం నార్కోటిక్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరులో డ్రగ్స్ ను కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి ట్రావెల్స్ బస్సుల డ్రైవర్స్ కు ఇస్తున్న సాయి చరణ్ వాటిని కోడ్ భాష ద్వారా తన కస్టమర్లకు సరఫరా చేస్తున్నాడు. తాజాగా సాయి చరణ్ నుండి డ్రగ్స్ కొనుగోలు



చేస్తున్న వ్యాపారవేత్తలు మాలిక్, లోకేష్,సందీప్ రెడ్డి, రాహుల్, సుబ్రహ్మణ్యం అనే నలుగురు వ్యాపారవేత్తలతో పాటు సాయిచరణ్ ను అరెస్ట్ చేశారు.వారి నుంచి ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసున్నారు.గతంలోనూ సాయిచరణ్ ను డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టుకున్నారు.

# ముత్యాలమ్మ మొదటి వార్షికోత్సవంలో మధుకర్



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్ పల్లిలో ముత్యాలమ్మ ఆలయంలో తెల్లవారుజాము నుంచి యాభై ఒకటి రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, వేదపండితుల మంత్రాలతో అంగరంగ వైభవంగా పూజలు ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ నిర్వాహకులు.నాలుగు దశాబ్దాల క్రితం ముత్యాలమ్మఅమ్మవారిని ప్రాణప్రతిష్ట చేసిన బోయిన్ పల్లి వాసులు.నిత్యం దీప ధూప నైవేద్యం పెడుతూ పూజలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడిమధుకర్ నేతృత్వంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో మధుకర్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశిస్సులకు పాత్రులైయ్యారు.అలాగే ముత్యాలమ్మ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ముప్పిడి మధుకర్ తో పాటు స్థానికులు కలిసి వెయ్యి మందికి తీర్థప్రసాదాలు (అన్నదానం) భక్తులకు అందజేశారు. మూవీ స్పాట్ పెద్ద తొకట్ట బోయిన్ పల్లి, చిన్న తొకట్ట,కంశారి బజార్, ఏడు గుళ్ళు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, సామాజిక కార్యకర్త టింకు గౌడ్, బాల్ రాజ్, శరత్,సంతోష్,సిద్దు,ఆలయ కమిటీ సభ్యులు సాయి కిశోర్, ప్రేమ్ కిశోర్, కుమార్, హరి నారాయణ, భారతి, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మరియు గరిగే నర్సింగరావు డాక్టర్అప్సర్

**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిన్నటి రోజున క్యాబినెట్ సమావేశంలో రైతులకు పంట రుణాలను రెండు లక్షల రుణమాఫీ ప్రకటన చేసినందుకు తెలంగాణ రైతులందరూ తరపున మరియు మెదక్ జిల్లా %ఽ% సిద్దిపేట జిల్లా రైతుల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమై రైతులను నిలువు దోపిడి చేసినట్లుగా వ్యవహరించారు గత ప్రభుత్వము మాఫీ చేస్తామని మాఫీ చేస్తామని అనడం వలన రైతులు బ్యాంకులకు వెళ్లలేక అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంఘటనలు చూసాము అటువంటి పరిస్థితులు ఈ ప్రభుత్వంలో రావని ఆశిస్తున్నాము కావున ఏకకాలంలో ఎలాంటి కొర్రీలు పెట్టకుండా సాగు చేసినటువంటి రైతులకు పంట రుణాలను మాఫీ చేసి తెలంగాణ రైతులను ఆదుకోవాలని సిద్దిపేట జిల్లా పక్షాన కోరుతున్నాము అలాగే రైతు భరోసా కూడా వాస్తవముగా సాగు చేసినటువంటి రైతులకు ఐదు నుంచి పది ఎకరాల వరకు పరిమితి విధించి రైతు భరోసా కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం జిల్లా రైతులు పేరుపేరునా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపునైనది. జైహింద్ జై తెలంగాణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుల వెంకటరెడ్డి. దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి ఘన సన్మానం



**తార్నాక (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ సికింద్రబాద్ అసెంబ్లీ నియోకవర్గం పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర బొగ్గు గనులు మైనింగ్ శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని బీజేపీ రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రజకులు ఓటు వేసి తనను ఆశీర్వదించారని అన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ ఓ బి సి మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో- కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి.
రజక సెల్ కన్వీనర్ కొన్నే సంపత్ ని, మల్లేశ్వరపు రాజేశ్వరి ని పార్టీ శ్రేణులను కిషన్ రెడ్డి అభినందించారు.తన గెలుపుకు కృషి చేసిన వారందరికీ రుణపడి ఉంటానని నియోజకవర్గం ప్రజల ఆశీస్సుల వల్లనే కేంద్ర మంత్రిని అయ్యానని ఎవరి ఏ అవసరం ఉన్న అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# నాకు పదవి ఉన్నా లేకున్నా నా జీవితము మొత్తం ప్రజాసేవకే అంకితం

## నర్సాపూర్ మండలం తాజా మాజీ ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్




**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ నుండి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చెసినా రెడ్డిపల్లి తాజా మాజీ ఉప్ప సర్పంచ్ అధ్యక్షులు అశోక్ గౌడ్.ఈ సంధర్భంగా మాట్లాడుతూ నా జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం అని పదవిలో ఉన్నా లేకున్నా గాని నిరంతరం ప్రజల కోసం సేవ చేసే భాగ్యం ఈ జీవితంలో నాకు ఆ భగవంతుడు పెట్టిన బిక్ష అని రెడ్డిపల్లి ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ తెలిపారు నా యొక్క రాజకీయం ప్రస్థానం మొట్టమొదటిగా నాకు అడుగులు వేసిన నా వెంటే ఉంటూ రెడ్డిపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ కోసం నా యొక్క గెలుపు కోసం నిరంతరం శ్రమించి నా జీవితము మొత్తం ఆంజనేయులు కోసం నిరంతరం కష్టపడి భవిష్యత్తులో అంజన్న కోసం నా శ్రాశక్తులతో కృషి చేసి మరెన్నో పదవుల ఆ భగవంతుడు అంజన పై ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటున్నానని రెడ్డిపల్లి ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ తెలిపారు అదేవిధంగా ,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి సహకారంతో ఇక ముందు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. విద్యార్థులందరు బాగా చదవాలి,ఉన్నత శిఖరాలకు ఎదగాలి వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్, నర్సాపూర్ మండలం ఒబిసిసెల్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్, ఆర్ కె గౌడ్, సొమనిరాగుగౌడ్, సొమనివెనకటెష్గౌడ్, విష్ణు, అంజనేయులు, అజీం, నవీన్ , ప్రధానోపాధ్యాయులు తార సింగ్, ఉపాధ్యాయులు రామ కృష్ణ, అనురాధ, రాధిక, శ్వేత, శ్రీనివాస్ గౌడ్,వాని, శేఖర్ తదితరలు పాల్గొన్నారు.

# మత్స్యకారులతో మంత్రి అనిత భేటీ

**తాడేపల్లి** ఆంధ్రప్రదేశ్ సచివాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత కాన్వాయ్ కి బాపట్ల జిల్లా మత్సకారులు అడ్డుగా వచ్చారు. వెంటనే కాన్వాయ్ అపి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు హోం మినిస్టర్ అనిత. వైసీపీ పాలనలో తమపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులు పెట్టారని.. జైళ్లు, కోర్టుల వెంబడి తిప్పారంటూ మత్సకారులు అనిత వద్ద కన్నీటి పర్యాంతం అయ్యారు. వేటపాలెం మండలం రామాపురం గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవను గ్రామ సమస్యగా మార్చి గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టారని అనితకి గ్రామ మత్సకారులు ఫిర్యాదు చేశారు. వెంటనే హోం మంత్రి బాపట్ల జిల్లా ఎాఖతో ఫోన్ లో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో రామా పురం మత్సకారులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే పరిష్కరించాలి ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నందుకు హోం మినిస్టర్ అనితకి రామాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలపై దాడులు చేస్తే సహించేదే లేదు : మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్ (ప్రశ్న న్యూస్)** ఆటవికం..అమానుషం..సభ్య సమాజం తలదించుకు నే ఘటన. చోటుచేసుకుంది తెలంగాణలో అవును.కూలి పనికి రాలేదని చెం చు,మహిళపై పాషవికంగా దాడి చేశారు. మర్మంగాలపై కారంచల్లి, డీజీల్ పోసి నిప్పంటించారు. ఈ దారుణ ఘటన నాగర్ కర్నూలు జిల్లా మొల్ల చింతపల్లిలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఓ చెంచు కుటుంబం తన వద్దకు పనికి రావడం లేదన్న అక్కసుతో ఓ ఇసుక వ్యాపారి ఈ దారుణానికి ఒడిగట్టాడు. కొన్ని రోజుల పాటు ఇంట్లోనే నిర్బంధించి పాశవికంగా ఆ మహిళపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ బాధితురాలు అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. స్థానికు లు పోలీసులకు సమాచా రం ఇవ్వడంతో బాధిత మహిళను జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇసుక వ్యాపారి దాడిలో గాయపడిన బాధిత మహిళను మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం పరామ ర్శించారు. 2 లక్షల ఆర్థిక సహా యం ప్రకటించి బాధిత కుటుంబానికి అన్ని విధాలు గా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మహిళలపై దాడులను ఉపేక్షించే ప్రసక్తే లేదని నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుం టామన్నారు.

# రైల్వే అధికారులతో కేంద్రమంత్రి పెమ్మసాని సమీక్ష

**గుంటూరు** కేంద్ర సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తొలిసారిగా గుంటూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన గుంటూరులో రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ఫ్లైఓవర్ నిర్మాణాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెమ్మసాని స్పందిస్తూ... గత ఐదేళ్లలో ఇక్కడి రైల్వే ప్రాజెక్టులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రైల్వే ప్రాజెక్టులతో ఓట్లు రావన్న ఉద్దేశంతో జగన్ వాటిని పట్టించుకోలేదని విమర్శించారు. గుంటూరు జిల్లాలో రైల్వే బ్రిడ్జిల పరిస్థితిపై అధికారులతో చర్చించినట్టు తెలిపారు. గుంటూరు శంకర్ విలాస్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులతో మాట్లాడినట్టు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడించారు.నేటి సమీక్ష సమావేశంలో జిల్లాలోని 15 రకాల బ్రిడ్జిల విషయం ప్రస్తావనకు వచ్చినట్టు వివరించారు. ఒక్క గుంటూరు జిల్లా పరిధిలోనే రూ.2 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పనులు ఎప్పటి లోగా పూర్తి చేయాలో అధికారులకు నిర్దేశించినట్టు చెప్పారు.

# గిరిజనుల త్రాగునీటి కష్టాలు

- వర్షాకాలం వచ్చినా కూడా తప్పని త్రాగునీటి కష్టాలు
- త్రాగునీరు కోసం కిలోమీటర్ల మేర ప్రయాణం
- త్రాగు నీటి కష్టాలు తొలగించాలని గిరిజనుల డిమాండ్



**వికారాబాద్** యాలాల మండలం తొప్పర్లగడ్డ తండాలో త్రాగునీటి కష్టాలు.వర్షాకాలం వచ్చినా కూడా గిరిజనులకు నీటి కష్టాలు తప్పడం లేదు. కిలోమీటర్ల మేర తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తుంది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ ఉన్నా కూడా తాగునీరు అందని పరిస్థితి. త్రాగునీరు అందించాలని గిరిజనవాసులు వాపోతున్నారు. ఈ త్రాగునీటి కష్టాలు వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని సంగయ్యగుట్ట తాండ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన తొప్పర్ల గడ్డ తాండ నెలకొంది. సీఎం సొంత జిల్లా పరిధిలోని యాలాల మండలం తొప్పర్ల గడ్డ తండాలో తాగునీటి కోసం గిరిజనులు పడుతున్నారు.గుప్పెడు నీటి కోసం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కిలోమీటర్ల మేర ప్రయాణం చేసి త్రాగునీరు తీసుకుని వస్తున్నారు. గత ప్రభుత్వ0 అందించిన మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే నీరు నల్లాలకే పరిమితం అయ్యాయి కానీ నీరు మాత్రం ఉపయోగంలోకి రాలేదు. సంగయ్యగుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని తొపెర్లగడ్డ తండాలో సుమారు 50 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరికి రోజు త్రాగునీటి ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. గతంలో వ్యవసాయ పొలం ఉన్నటువంటి బోరు నుండి నీటిని సరఫరా చేసేవారు. ఇప్పుడు ఆ బోర్డు నుండి నీటి సరఫరా ఆగిపోవడంతో తండావాసులు తీవ్రంగా తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే తమకు తాగునీటి కష్టాలు తీర్చాలని గిరిజన తండావాసులు మీడియా ముందు వాపోయారు.

# నీట్ పరీక్ష రద్దు చేయాలి

**హైదరాబాద్** ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీలో చనగాని దయాకర్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో నీట్ పరీక్ష రద్దు కొసం విద్యార్దుల దీక్ష చేపట్టారు. 24 లక్షల విద్యార్థుల జీవితాలతో మోడీ ప్రభుత్వం ఆడుకుంటున్నారు. నీట్ స్కామ్ పై సి.బి .ఐ విచారణ జరపాలి. ఎన్. టి. ఏ జెనరల్ డైరెక్టర్ శుబోద్ కుమార్ సింగ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు.24 గంటలో మోడీ ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.

# హైదరాబాద్ పాతబస్తీలో హత్య కలకలం

**హైదరాబాద్** గత 24 గంటలు గడవముందే మరొక హత్య వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ పాతబస్తీ లోని నవాబ్ సాబ్ కుంట అచ్చి రెడ్డి నగర్ లో హత్య జరిగినట్లు ఫలక్ నామా పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అచ్చి రెడ్డి నగర్ లో ఒక ఇంట్లో మొహమ్మద్ జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తిని హత్య చేసినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది పోలీసులు తెలిపారు.. క్లూస్ టీమ్ మరియు పోలీస్ బలగాలు విచారణ చేసాయి.

## తొలిసారి అసెంబ్లీలో
# మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారంనాడు తొలిసారిగా అసెంబ్లీలో మాట్లాడారు. అసెంబ్లీ స్పీకర్ గా అయ్యన్నపాత్రుడి ఎన్నిక సందర్భంగా ప్రసంగించారు. ఇన్నాళ్లు ఆయన వాడీవేడీ చూసిన ప్రజలు ఇకపై హుందాతనాన్ని చూస్తారన్నారు. 'కానీ ఒకటే బాధేస్తోంది సార్.. ఇకపై మీకు తిట్టే అవకాశం లేకపోవచ్చు' అని అయ్యన్నను ఉద్దేశించి పవన్ అనడంతో సభలో నవ్వులు పూశాయి.

# జూడాల నిరసన

**సికింద్రాబాద్** కళ్లకు గంతలు కట్టుకొని గాంధీ హాస్పిటల్ లో జూడాలు వినూత్న నిరసన చేశారు. తమకు స్టైఫండ్ రెగ్యులర్ గా ఇవ్వాలని, సెక్యూరిటీ కల్పించాలని, ఉస్మానియా హాస్పిటల్ కు నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జూడా రాష్ట్రధ్యక్షుడు శ్రీ హర్ష మాట్లాడుతూ తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఉద్దేశ్యంతోనే నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకుంటే సోమవారం నుండి అత్యవసర సేవలు మినహా అన్ని సేవలను నిలిపి వేస్తామని హెచ్చరించారు. పక్క రాష్ట్రంలో వలె ఇక్కడ కూడా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలన్నారు.. మా డిమాండ్లన్ని మా కోసం కాదు, ప్రజల కోసం, భవిష్యత్ తరాల కోసమేనని ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.

## కదులుతున్న
# నీట్ డొంక

**పాట్నా, :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యూజీ 2024 పరీక్షలో అక్రమాలు తవ్వేకొద్దీ బయటపడుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు వచ్చిన వార్తలను గతవారం కేంద్ర విద్యాశాక, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తోసిపుచ్చింది. లీకేజీకి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని ఆరోపణలు కొట్టిపారేసింది. ప్రతి పక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించాయి. అయితే, పేపర్ లీక్ నిజమేనని ఆధారాలతో సహా బయటికొచ్చింది. పరీక్ష ముందురోజు రాత్రే నీట్ ప్రశ్నపత్రం జవాబులతో సహా తమకు అందిందని బిహార్‌లో అరెస్టయిన నలుగురు పోలీసులకు వెల్లడించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం లేపుతోంది.బీహార్‌లో అరెస్టయిన నలుగురు విద్యార్థుల్లో అభిలాషి అనురాగ్ యాదవ్, అతని మామ దానాపూర్ మున్సిపల్ కౌన్సిల్‌లో జూనియర్ ఇంజనీర్‌గా పని చేస్తున్న సికందర్‌తో పాటు మరో ఇద్దరు విద్యార్థులు నితీష్ కుమార్, అమిత్ ఆనంద్ ప్రస్తుతం పోలీస్ కస్టడీలో ఉన్నారు. కోటాలోని కోచింగ్ హబ్‌లో పరీక్షకు సిద్ధమవుతున్న అనురాగ్ యాదవ్‌కు అతని మామ సికందర్ ఫోన్ చేసి పేపర్ లీక్ చేసేందుకు ప్లాన్ చేశానని, వెంటనే ఇంటికి రావాలని కోరాడు. వెంటనే మామవద్దకు చేరుకున్న అనురాగ్ యాదవ్ రాత్రికి రాత్రే జవాబులను చదివి కంఠస్థం చేశాడు.

మరుసటి రోజు పరీక్ష కేంద్రానికి వెళ్లిన అనురాగ్ యాదవ్‌కు సరిగ్గా కంఠస్థం చేసిన ప్రశ్నలే రావడంతో అన్ని సమాధానాలు రాశాడు. అనురాగ్‌తోపాటు అతని స్నేహితులు నితీష్ కుమార్, అమిత్ ఆనంద్ అనే మరో ఇద్దరు విద్యార్థులకు కూడా సికిందర్ పేపర్ అందించాడు. వీరు నీట్ క్లియర్ చేయడానికి ఒక్కొక్కరి నుంచి రూ.30 నుంచి 32 లక్షల వరకు వసూలు చేసినట్లు నిందితులు పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించడంతోపాటు.. ఇదే విషయాన్ని రాత పూర్వకంగా రాసిచ్చారు. దీంతో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం మరింత తీవ్రమైంది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 14 మందిని అరెస్టు చేశారు. మరోవైపు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది.

## శనిగరం గ్రామంలో 60,000 వేల లీటర్ల
# వాటర్ ట్యాంకు
### భూమి పూజ చేసిన కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్



**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో 60,000 వేల లీటర్ల వాటర్ ట్యాంకు మిషన్ భగీరథ 30 లక్షల రూపాయలతో అదనపు ట్యాంక్ నిర్మాణం భూమి పూజ చేసిన కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్,కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ కీర్తి సురేష్ మాట్లాడుతూ గ్రామంలో గ్రామ ప్రజలకు నీటి కొలువ లేకుండా 60,000వేల లీటర్ల ట్యాంక్ ను మిషన్ భగీరథ ద్వారా 30 లక్షల రూపాయలతో అదనపు ట్యాంకుకు భూమి పూజ నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామంలోని సబ్ సెంటర్ ను విజిట్ చేశారు వారు సబ్ సెంటర్ వారితో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రసవించిన బాలింతలకు మంచి పోషకాహారం అందించాలని పోషకాహారంద్వారా పుట్టబోయే బిడ్డ తల్లి ఇద్దరు బలంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపెల్లి స్వప్న శశిధర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు కర్ర శ్రీహరి మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్ గాదె శ్రీధర్ మిషిన్ భగీరథ డీ ఈ రుహిన, ఏ ఈ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి చంద్రం కర్ర భిక్షపతి, ప్రతాపరెడ్డి, అనిల్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# క్లినికల్ అవేర్ నెస్ వాక్

**హైదరాబాద్** ఆరోగ్యకరమైన జీవితం అందరికీ అవసరం. హెల్తీగా ఉంటేనే ఏదైనా చేయగలం. అలాంటి ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఫార్మాకోపియల్ అసోసియేషన్ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఫార్మా స్ట్రైడ్ పేరిట క్లినికల్ అవేర్ నెస్ వాక్ నిర్వహించింది. జూలై 5 నుంచి 7 వరకు హైదరాబాద్ లో జరిగే 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ (ఐ.పి.సి)లో భాగంగా ఈ ఈవెంట్ చేపట్టారు. " రోల్ ఆఫ్ ఇండియన్ ఫార్మా ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ " అనేది ఈ సారి ఐ.పి.సి థీమ్ గా నిర్ణయించారు. బంజారాహిల్స్ లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఫార్మసీ క్యాంపస్ లో నిర్వహించిన ఫార్మా స్ట్రైడ్ ఈవెంట్ కు డాక్టర్ బి. పార్థసారథి రెడ్డి (ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, హెటిరో గ్రూప్ చైర్మన్, గౌరవ రాజ్యసభ సభ్యులు) ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి క్లినికల్ అవేర్ నెస్ వాక్ ను ప్రారంభించారు.

## మియాపూర్ 100, 101
# సర్వే నెంబర్‌లో ఉద్రిక్తత

**రంగారెడ్డి** మియాపూర్ సర్వే నెంబర్ 100, 101 లో ని భూమి లో వేల మంది వచ్చి స్థలాలు కావాలని డిమాండ్ చేస్తూ బైటయించారు. శేరిలింగంపల్లి ఎమ్మార్వో , హుడా డీఎస్పీ, మియాపూర్ ఏసీపీ స్థలం సుప్రీం కోర్ట్ లో ప్రభుత్వనికి, ప్రవేట్ వ్యక్తులకు నడుస్తుందని వివరించారు. ఉన్న ప్రదేశాని నుండి మీ ప్రదేశానికి వెళ్లాలని కోరారు. కోర్టు పరిధి లో ఉన్నపుడు ఎవరు ఏమి చేయలేరు, అనవసరమైన కేసులు నమోదు జరుగుతాయని సూచించారు.

## బోనాలకు
# భారీ బందోబస్తు

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ లోని ప్రతిష్టాత్మక ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరను పురస్కరించుకొని దేవాలయ ఆవరణలో నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ జాతర విజయవంతం కోసం, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమై ఉన్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇంకా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే చెప్పాలని కోరినట్లు పేర్కొన్నారు. జూలై 21న జాతర, 22న రంగం భవిష్యవాణి, అంబారీ ఊరేగింపు ఉంటుందని దానికి తగ్గట్టుగా సీసీ కెమెరాలను, భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు..

## బొగ్గు గనుల విషయంలో
# బహిరంగ చర్చకు సిద్ధం
### - ఎంపి రఘునందన్ రావు

**హైదరాబాద్ :** మనుషులను మనుషులుగా చూడని ముఖ్యమంత్రులను వద్దని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు నిరూపించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. అందుకే ఉభయ రాష్ట్రాల ప్రజలు వారికి వ్యతిరేకంగా తగిన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పలు అంశాలపై స్పందించారు. ఇందిరాగాంధీ వచ్చి పోటీ చేసిన తర్వాత మెదక్ అభివృద్ధి జరిగిందనడం ఉత్తమాట అని ఎంపీ వెల్లడించారు. అంతకు ముందే మెదక్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మెదక్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని రఘుందన్ రావు హామీ ఇచ్చారు. త్వరలో ఆర్ఆర్ఆర్ కూడా రాబోతుందని, పరిశ్రమలు నగరానికి దూరంగా తరలించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఐటీఐఆర్ను గతంలో మన్మోహన్ సింగ్ ప్రతిపాదించారని, ఐటీఐఆర్ కింద ఇచ్చిన ప్రతిపాదనలను కేంద్రం పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టును కేంద్రం ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే గతంలో కాంగ్రెస్ ప్రతిపాదనలు ఎంత మేర పూర్తిచేశామో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. నీట్ అవకతవకలపై విపక్షాలవి దుష్ప్రచారాలని, కావాలనే ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని రఘునందన్రావు ధ్వజమెత్తారు. పేపర్ లీక్ అంశం వాస్తవ దూరమైన విషయమని, ప్రతిపక్షాలు కేంద్రంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుని అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అంశం కోర్టులో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనంటూ వ్యాఖ్యానించారు. పెండింగ్లో ఉన్న మల్లన్నసాగర్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని, గతంలో మెదక్ కలెక్టర్ దృష్టికి సమస్యలు తెచ్చినా పరిష్కరించలేదని ఆరోపించారు. బీజేపీ నేతల పోరాటంతో రైతులకు రూ.13 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు పరిహారం వచ్చేలా చేసినట్లు తెలిపారు. కలెక్టర్ గా పనిచేసి ఆ తరవాత ప్రజాప్రతినిధిగా మారిన వెంకట్ రాంరెడ్డి ఒక గెస్ట్ హౌస్ ఏర్పాటు చేసుకుని ధరణి స్లాట్స్ బ్లాక్ చేసి అనేక ఎకరాల భూమిని తన అధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. ములుగు మండలం క్షీరసాగర్ లో 80 ఎకరాల భూమిని ఈవిధంగానే చేశారని, ఇక్కడి నుంచే భూసేకరణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను బీజేపీ అమలు చేస్తూ వస్తున్నట్లు తెలిపారు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కలా, అధికారం కోల్పోయి తరువాత మాట్లాడటం పరిపాటిగా మారిపోయిందని ఎంపీ రఘునందన్ తెలిపారు. కొల్ మైనింగ్ సంబంధిచి పార్లమెంట్ లో చేసిన చట్టానికి బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలానికి సంబంధించి కేంద్రం వాటా 49 శాతం అని, తెలంగాణ ప్రభుత్వ వాటాయే ఎక్కువని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్ నేతలతో భహిరంగ చర్చకు సిద్ధమని రఘునందన్ రావు వెల్లడించారు.

## అమల్లోకి వచ్చిన
# పేపర్ లీకేజ్ యాక్ట్..

**న్యూఢిల్లీ :** వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్)యాక్ట్-2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ జూన్ 20న ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది.

అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి.. ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను చేపట్టే సర్వీస్ ప్రొవైడర్ సంస్థలు పేపర్ లీక్ చేసినట్లు తేలితే వాటికి రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఇలాంటి సంస్థపై పరీక్షలు నిర్వహించకుండా నాలుగేళ్ల పాటు బ్యాన్‌ను కూడా విధిస్తారు. పేపర్ లీక్ కేసుల విచారణను డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్థాయి కంటే తక్కువ లేని అధికారి నిర్వహించాల్సి ఉంటుంది. దర్యాప్తును ఏదైనా కేంద్ర ఏజెన్సీకి అప్పగించే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ బిల్లులో పేపర్ లీక్‌తో ముడిపడిన 20 రకాల నేరాలు, అక్రమాలకు పాల్పడే వారికి విధించాల్సిన శిక్షల గురించి ప్రస్తావించారు. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలను తారుమారు చేయడం, ఓఎంఆర్ షీట్లను ట్యాంపరింగ్ చేయడం వంటివన్నీ ఈ నేరాల జాబితాలో ఉన్నాయి.

# రుషికొండ రహస్యాలపై అనుమానాలు

**విశాఖపట్టణం :** విశాఖ పర్యాటక కేంద్రం. రుషికొండ అందాలు చూసేందుకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చే ముందు వరకు రుషికొండపై హరిత రిసార్ట్స్ ఉండేవి. పాత గదులు 34, కొత్త గదులు 24 కలిపి మొత్తం 58 గదులు ఉండేవి. పర్యాటకులు ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకుని అక్కడ బస చేసే వారు. రెస్టారెంట్, సమావేశ మందిరాలు ఉండేవి. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు వచ్చినట్టే.. రుషికొండకు కూడా పర్యాటకులు స్వేచ్ఛగా వచ్చి వెళ్లిపోయే వారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన కొన్నాళ్ల తర్వాత పరిస్థితులు మారిపోయాయి.మూడు రాజధానుల అంశం, విశాఖ పరిపాలానా రాజధాని అన్న విషయం తెరపైకి వచ్చిన కొన్ని రోజులకే రుషికొండ నిషిద్ధ ప్రాంతంగా మారిపోయింది. పర్యాటకులే కాదు.. స్థానికులు కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

ముందుగా 20 అడుగుల ప్రహరీ గోడ పైకి లేచింది. తర్వాత ఆ పరిసర ప్రాంతాల్లోకి ఎవరినీ వెళ్లనివ్వలేదు. అక్కడ ఏదో జరుగుతోందని తెలుసు కానీ.. ఏం జరుగుతోందో ఎవరికీ తెలియదు. రుషికొండ రహస్యం నిగ్గు తేల్చేందుకు అప్పటి ప్రతిపక్షనేతలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పవన్‌కల్యాణ్‌ను విశాఖ దాటి వెళ్లనివ్వలేదు. లోకేశ్, కమ్యూనిస్టు నేతలు ఇలా ఎవరూ రుషికొండ దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోయారునేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా కొండను తొలచి నిర్మాణాలు చేపడుతున్నారని? దీనివల్ల మొత్తం రుషికొండకే ప్రమాదం ఏర్పడుతుందని ప్రతిపక్షాలు, పర్యావరణ వేత్తల తరఫున న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి.

పర్యాటక భవనం పేరుతో దరఖాస్తులు చేసుకుని మరేవో నిర్మాణాలు చేపట్టారన్న మూకుమ్మడి ఆరోపణలు వినిపించాయి. గండికోట రహస్యం తరహాలో? ఇలా నాలుగేళ్లపాటు రుషికొండ రహస్యం సాగింది. ఇంకొన్నేళ్లు ఆ రహస్యం అలాగే ఉండేదేమో కానీ?ఇంతలో ఎన్నికలొచ్చి ప్రభుత్వం మారిపోయింది.భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు? మరికొందరిని తీసుకుని రుషికొండ రాజప్రాసాదంలో అడుగుపెట్టడంతో అసలు కథ బయటికొచ్చింది. నాలుగేళ్లపాటు సాధారణ జనం మొదలుకుని, రాజకీయ నేతల దాకా ఎవరినీ రుషికొండ వైపు కన్నెత్తి చూడనీకుండా అప్పటి ప్రభుత్వం ఎందుకు అడ్డుకుందో.. రుషికొండకు సంబంధించిన వ్యవహారాలన్నింటినీ రహస్యంగా ఉంచడానికి కారణమేంటో?రుషికొండను తొలచి ఏం చేశారో అందరికీ తెలిసిపోయింది.కొండ చుట్టూ ఏడు సూపర్ స్ట్రక్చర్స్, సీ వ్యూ క్యాప్చర్.. ఆ భవనాల లోపల విదేశాల నుంచి తెప్పించిన ఇంటీరియర్ ఫర్నీచర్, యూరప్ నుంచి తెప్పించిన గ్రానైట్, ప్రత్యేక డిజైన్ మార్బుల్, బయోమెట్రిక్‌తో పనిచేసే వార్డ్‌రోబ్స్, 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో బాత్‌రూమ్‌లు, ఎటువైపు నుంచి చూసినా సముద్రం కనిపించేలా డిజైన్, గోడలపై పాలరాయి తాపడాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలు, విదేశాల నుంచి తెప్పించిన మంచం, పరుపు, కుర్చీలు, బల్లలు, భవనాల బయట విదేశాల నుంచి తీసుకొచ్చిన వేల మొక్కలతో ఏర్పాటు చేసిన గార్డెన్, ఆ గార్డెన్‌లో 20 కోట్ల ఖర్చుతో చేసిన విద్యుత్ అలంకరణలు, రెండున్నర లక్షలతో ఏర్పాటైన్ ఒక్కో విద్యుత్ దీపం?. ఇలా రుషికొండపై ఉన్న నిర్మాణాల ధగధగలు గురించి ఎంత చెప్పినా తక్కువే.

ఈ ఏడు బ్లాకుల్లో ఓ భవనంలోని బాత్ టబ్, స్పా, బంగారం రంగులో ఉన్న కమోడ్ గురించి అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. జగన్ తన కోసం, తన కుటుంబం కోసం నిర్మించుకున్నారని టీడీపీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్న ఓ భవనంలో ఇవి ఉన్నాయి. బాత్ టబ్ ఖరీదు 26 లక్షలని, బంగారం రంగులో ఉన్న కమోడ్ ధర 15 లక్షలని ప్రభుత్వం అంటోంది.హరిత రిసార్ట్స్ ఆధ్వర్యంలో నడిచే రూమ్‌లను అధునాతనంగా తీర్చిదిద్దడంతో పాటు కొండపై కొత్త భవనాలు నిర్మించారు. కొత్త నిర్మాణాల్లో నిబంధనలు పాటించలేదని టీడీపీ ఆరోపిస్తోంది. పాత భవనాల ఆధునికీకరణ, కొత్త భవనాల నిర్మాణానికి 500 కోట్లు ఖర్చు పెట్టారని ప్రచారం జరుగుతోంది. మొత్తం 9.88 ఎకరాల్లో విజయనగర, కళింగ, వేంగి, గజపతి బ్లాకులుగా భవనాల నిర్మాణం జరిగింది. విజయనగర బ్లాకునే మూడుగా విభజించారు. వాటికి చోళ, పల్లవి, తూర్పు కనుమలుగా పేర్లు పెట్టారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఈ ఆధునికీకరణ కార్యక్రమాలు సాగాయి. రిసార్టులను ఆధునికీకరించే పనులు మొదలుపెట్టిన దగ్గర నుంచి అసలక్కడ ఏం జరుగుతోందో ఎవరికీ తెలియదు.గంటా శ్రీనివాసరావు ఆ భవనాల వీడియోలు విడుదల చేసేవరకు.. ఆంధ్రప్రదేశ్‌లో అంత విలాస భవనాలు ఉన్న విషయమే బయటకు రాలేదు. 400మందితో సమావేశం జరుపుకోగల మీటింగ్ రూం, 100 మందితో సమావేశాలకు సరిపోయే నాలుగు రూమ్స్ ఉన్నాయి.

ఏడు బ్లాకులుగా ఉన్న మూడు భవనాలు అత్యాధునిక హంగులతో ఉన్నాయి. ఖరీదైన ఫర్నీచర్, షాండ్లియర్లు, బంగార రంగు షవర్లు, కుళాయిలు, టీవీలు, అధునాతన డిజైన్లలో ఫ్యాన్లు, బిగ్‌స్క్రీన్‌లు, ఖరీదైన కుర్చీలు, విలాసవంతమైన పడకగదులు ఇలా రుషికొండ రాజభవనాల ప్రత్యేకతల గురించి, ఆ స్థాయిలో ఆ భవనాలను తీర్చిదిద్దడానికి అయిన ఖర్చు గురించి ఎంత చెప్పినా తక్కువే.రుషికొండ ప్యాలెస్‌లో వాడిన ఇటాలియన్ మార్బుల్, టైల్స్ చూస్తే దిమ్మ తిరుగుతుందని, ఈ ఇటాలియన్ మార్బుల్ కోసం ఒక్కో అడుగుకు పెట్టిన ఖర్చుతో మధ్యతరగతి ప్రజలు చిన్న సైజు అపార్ట్‌మెంట్ కొనేయొచ్చని టీడీపీ ఆరోపిస్తోంది. ఆ ఆరోపణల సంగతి పక్కన పెడితే విభజన బాధిత రాష్ట్రంగా, రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిన ఆంధ్రప్రదేశ్.. రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి పెద్దల కోసం, పర్యాటకుల కోసం ఈ స్థాయిలో ఖర్చు పెట్టి భవనాలు నిర్మించే స్థితిలో ఉండడమే అసలైన విచిత్రం.

# వడివడిగా విమానశ్రయ పనులు

**విజయనగరం :** భోగాపురం విమానాశ్రయ పనులు వేగం పుంజుకున్నాయి. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏపి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశం. త్వరితగతిన ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలను రన్ వే పై దూసుకుపోయేలా చర్యలు చేపట్టాలని ఇటు నూతన రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. అందుకోసం నిరంతరం పర్యవేక్షిస్తుంది ఎపిఎడిసిఎల్. ఉత్తరాంధ్ర నడిబొడ్డున ఉన్న భోగాపురంలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఆంధ్రప్రదేశ్ కే తలమానికం. ఇటు విశాఖ, అటు శ్రీకాకుళం జిల్లాకు మధ్యలో ఉన్న భోగాపురంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరిగితే ప్రయాణికుల సౌకర్యంతో పాటు కార్గో కూడా అభివృద్ధి చెందుతుంది.రాష్ట్ర విభజనలో భాగంగా ఏపికి కేటాయించిన కీలక ప్రాజెక్ట్ లో ముఖ్యమైన ప్రాజెక్ట్ భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్.. అలా కేటాయించిన ప్రాజెక్ట్ మూడు జిల్లాలకు అందుబాటులో ఉండేలా చేయాలని అనేక రకాల అధ్యయనం చేసింది అప్పటి రాష్ట్ర ప్రభుత్వం. అన్నివిధాలా పరిశీలించిన తరువాత విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు సమీపంలో విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నిర్మించాలని నిర్ణయించింది. 2016లో స్థలం గుర్తించి, ఎయిర్ పోర్ట్ కు నోటిఫికేషన్ విడుదల చేసింది ప్రభుత్వం. ఆ తరువాత అనేక అడ్డంకులతో భూసేకరణ పూర్తి చేసి నిర్మాణ పనులను ప్రఖ్యాతి గాంచిన జి ఎమ్ ఆర్ సంస్థకి అప్పగించింది అప్పటి చంద్రబాబు ప్రభుత్వం.భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇవ్వడంతో సుమారు 4,750 కోట్ల వ్యయంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణం ప్రారంభించేందుకు సిద్దమైంది జిఎం ఆర్ సంస్థ. 2023 ఫిబ్రవరి 3న శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించింది జి ఎమ్ ఆర్ సంస్థ. కేవలం మూడేళ్లలోనే ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభిస్తామని ఎయిర్ పోర్ట్ నిర్మాణ సంస్థ ప్రారంభించింది. అలా పనులు ప్రారంభం అయిన నత్తనడకన సాగుతుండటంతో పాటు ఎయిర్ పోర్ట్ కు అనుసంధాన సీడ్ యాక్సిస్ రోడ్డ్ తో పాటు చాలా పనులు ఇంకా ప్రారంభమే కాలేదు.పనులు ఎప్పటికి పూర్తవుతాయో అన్న సందేహం అందరిలో నెలకొంది. అయితే ప్రస్తుతం అదే ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం ఎంపి అయిన రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన మంత్రి కావడంతో కొత్త ఆశలు చిగురించాయి. ఎయిర్ పోర్ట్ పనులు పరుగులు తీయిస్తూ, నిర్ణీత సమయంలోనే ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులను పూర్తిచేస్తామని చెప్పడంతో ఉత్తరాంధ్ర వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే మరో రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయితే ప్రయాణికుల రాకపోకలతో పాటు కార్గో సేవలు కూడా గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయ విమానాశ్రయం కావటంతో ఇక్కడి నుంచి ఇతర దేశాలకు సైతం రాకపోకలు జరగనున్నాయి.. అంతే కాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావడంతో పాటు పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చి వెనుకబడిన ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు అభివృద్ధి పథం వైపు దూసుకుపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# జాడ లేని వాన

**ఒంగోలు :** ఏదాది డేంజర్ బెల్స్ మోగినట్లే కనిపిస్తున్నాయి. ఇంతవరకు వాన జాడలేదు. ఖరీఫ్ ప్రారంభమవుతున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు పడడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన కనిపిస్తోంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు మూడు రోజులు ముందుగానే ప్రవేశించాయి. ఈనెల 2న వాటి రాక ప్రారంభమైంది. గురువారం నాటికి రాష్ట్రమంతటా విస్తరించాయి. కానీ ఉత్తరాంధ్ర పై అధిక పీడన ద్రోణి ప్రభావం చూపడంతో స్తబ్ధత ఉండిపోయాయి. రాష్ట్రమంతటా నైరుతి వ్యాపించినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి భానుడు సెగలు కక్కుతున్నాడు.రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు ప్రాంతాలు తప్ప వర్షాల జాడలేదు. చెప్పుకోదగ్గ వానలు పడడం లేదు. పైగా రాష్ట్ర మంత్రుల నిప్పుల కుంపటిని తలపిస్తోంది. వేడి, ఒక్క పోతతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మే నెలలో ఉన్నట్లుగా గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. మరో నాలుగు ఐదు రోజులు ఇదే పరిస్థితి కొనసాగనుంది. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతుండటంతో వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అల్పపీడనం కాని.. ఆవర్తనం కాని ఏర్పడితేనే వర్షాలు కురిసే.. వాతావరణం చల్లబడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి అదును దాటుతుండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇంకా నారుమడులు కూడా సిద్ధం కాలేదు.ప్రస్తుతం కర్ణాటక, కేరళ తీరాల మీదుగా ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. పిడుగులతోపాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని కూడా స్పష్టం చేసింది. శుక్రవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణాజిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

# అమరావతిపై మాస్టర్ ప్లాన్ రెడీ

**విజయవాడ :** ఒక రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో రాజధాని అనేది కీలకం. కానీ దురదృష్టవశాత్తు గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రానికి రాజధాని అన్నది లేకుండా పోయింది. రాజకీయ స్వార్థానికి మొగ్గ దశలో ఉన్న అమరావతి సమిధగా మారింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి అమరావతిని చిదిమేసింది. రాజధాని నిర్మాణాలను పాడుపెట్టింది. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. ఐదేళ్ల చెర వీడిన అమరావతి రాబోయే ఐదేళ్లలో ప్రజా రాజధానిగా అందుబాటులోకి వచ్చేందుని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కీలకమైన నిర్మాణాలను పునః ప్రారంభించాల్సి ఉంటుంది ఐకానిక్ టవర్స్ : అమరావతిలో ఐకానిక్ టవర్స్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు చంద్రబాబు. ఇప్పటికే చాలా వాటి నిర్మాణం పూర్తయింది. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నివాసం ఉండేలా వీటిని తీర్చిదిద్దారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యం విడిచిపెట్టారు. వాటిని వినియోగం లోకి తేవాల్సిన తక్షణ అవసరం ఇప్పుడు ఏర్పడింది. కీలక నిర్మాణాలు: టిడిపి ప్రభుత్వ హయాంలో విభాగాధిపతులు, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు గత ఐదేళ్లుగా నీటిలో నానుతున్నాయి. ఈ నిర్మాణాల పటిష్టతను సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు ప్రారంభించాలి. ఈ ఐదేళ్లలో వీటిని పూర్తయ్యేలా చూడాలి. పెండింగ్ భూ సేకరణ: రాజధాని నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ అంశం పెండింగ్లో ఉంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు, వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించాలి. ఆ భూములను సిఆర్డిఏ కు తిరిగి దక్కలు పడేలా చూడాలి. ఏపీ సి ఆర్ డి ఏ చట్టం, పునర్విభజన చట్టం, అమరావతి బృహత్ ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నోటిఫై చేసేందుకు న్యాయపరమైన చర్యలను ప్రారంభించాలి రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు : రైతుల రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను తక్షణం పూర్తి చేయాలి. వాటిని అన్ని వస్తువులతో అభివృద్ధి చేయాలి. దీనివల్ల రాజధానిలో నివాసయోగ్యత స్థాయి పెరుగుతుంది. పెండింగ్ ప్లాట్లు, కేటాయించిన ప్లాట్ లలో ఇంకా చేయించాల్సిన రిజిస్ట్రేషన్ లను నిర్దిష్ట కాల పరిమితిలోగా పూర్తి చేయాలి. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం : అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం అత్యంత కీలకం. దానికి అనుసంధానంగా రహదారుల నిర్మాణం పూర్తి చేయాలి. శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం, విభాగాధిపతుల భవనాలు, హ్యాపీ నెస్ట్ తదితర ప్రాజెక్టులను పునరుద్ధరించాలి. రాజధానిని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు జాతీయ, రాష్ట్ర రహదారులతో అనుసంధానించాలి. ఎన్ఐడి, ఎస్ఆర్ఎం, విట్ తదితర ప్రతిష్టాత్మక సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. దళితులు అధికంగా నివసించే అమరావతిలో అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలి రాజధానిలో సాగునీరు, తాగునీరు అవసరాల కోసం వైకుంటపురం వద్ద 45 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలి. అన్నింటికీ మించి రాజధాని పరిధిలోని గ్రామాలతో అమరావతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు న్యాయపరమైన చిక్కులను అధిగమించాలి. రాజధాని లో భూములు కేటాయించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు వెంటనే పనులు ప్రారంభించి నిర్దిష్ట కాల పరిమితితో కార్యకలాపాలు సాగించేలా చూడాలి.

# వైకాపా కార్యాలయాన్ని కూల్చివేసిన సీఆర్డీయే

**తాడేపల్లి** తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సిఆర్డీయే అధికారులు కూల్చివేశారు. ఉదయం 5:30 గంటల సమయంలో కూల్చివేతల ప్రారంభించారు. పొక్లెన్లు, బుల్డోజర్లతో శ్లాబ్కు సిద్ధంగా ఉన్న భవనాన్ని యుద్ధ ప్రాతిపదికన అధికారులు కూల్చి వేస్తున్నారు. కూల్చివేతకు సీఆర్డీయే ప్రిలిమినరీ ప్రొసీడింగ్స్ను సవాల్చేస్తూ శుక్రవారం హైకోర్టును వైయస్సార్సీపీ నేతలు ఆశ్రయించారు. చట్టాన్ని మీరి వ్యవహరించ వద్దని హైకోర్టు ఆదేశించినా వాటిని బేఖాతరు చేస్తూ చర్యలు తీసుకోవడం పై వైయస్సార్సీపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేవలం కక్ష సాధింపు కోసమే ఈ చర్యకు పాల్పడతారని, అధికారుల తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు.

# రోజుకు 2.14 లక్షల మందికి అన్నదానం

**తిరుమల :** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని టీటీడీ ఈవో శ్రీ జె శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టీటీడీ అన్నప్రసాద విభాగం కార్యకలాపాలను బుధవారం ఈవో రివ్యూ చేశారు. టీటీడీలోని ప్రతి విభాగం పని తీరుపై తెలుసుకోవడంలో భాగంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో జేఈవోలు గౌతమి, శ్రీ వీరబ్రహ్మంలతో కలిసి అన్నప్రసాద విభాగాన్ని సంబంధిత అధికారులతో కలసి ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు.తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్(ఎంటీవీఏసీ), విక్యూసీలోని అక్షయ కిచెన్, పీఏసీ 2తో పాటు, ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి అతిథి గృహం సహా తిరుమలలో అన్నప్రసాదాలు తయారు చేసే ప్రదేశాలను ఆయన సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి, తాత్కాలికంగా నిలిపివేసిన పాంచజన్యం వంటశాలను త్వరగా ప్రారంభించేలా చూడాలని అన్నప్రసాదం, ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.తిరుమల, తిరుపతిలతో కలిపి రోజుకు సగటున 1.92 లక్షల మంది అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. వీరిలో తిరుమలలో అన్నం తినేవారి సంఖ్య దాదాపు 1.75లక్షలు కాగా, తిరుపతిలో 17వేలు మందిగా ఉంది. వారాంతాల్లో తిరుమలలో 1.95 లక్షలు, తిరుపతిలో 19 వేలతో కలిపి సుమారు 2.14 లక్షల మందికి అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. కాగా ఒక రోజున అన్నప్రసాదం కోసం అవుతున్న ఖర్చు దాదాపు రూ.38 లక్షలుగా ఉంది.కాగా భక్తులకు అందజేస్తున్న మజ్జిగలో నాణ్యత పెంచాలని, వంట చేసే స్థలంలో ఆవరణను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని అధికారులకు ఈఓ సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఫుడ్ క్వాలిటీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.రుపతిలో అన్న ప్రసాదం నాణ్యత పై గతంలో చాలా రకాల విమర్శలు ఉన్నాయి. ఇది ఎప్పటికప్పుడు వెలుగు చూసాయి కూడా. ముఖ్యంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రంలో నాణ్యత పై భక్తులే నిలదీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అన్న ప్రసాదం నాణ్యత పై ఎప్పటికప్పుడు టీటీడీ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. టిటిడి డైలీ ఈవో, సోషల్ మీడియా వేదికగా కొందరు ఇదే విషయమై తరచూ ప్రస్తావించేవారు. కళ్లకు అద్దుకుని శ్రీవారే అందించినది గా భావించే అన్న ప్రసాదం అధ్వానంగా మారడంతో టీటీడీ చరిత్ర మసకబారింది. అయితే ఈ విషయంలో వైసీపీ నేతలు పెద్దగా పట్టించుకోకపోవడంతో భక్తులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ముందుగా తిరుపతి నుంచి ప్రక్షాళన ప్రారంభించారు. సంవత్సరాలుగా టీటీడీ ఇంచార్జ్ ఈవోగా పాతుకుపోయిన ధర్మారెడ్డిని తప్పించారు. సిన్సియర్ అధికారిగా గుర్తింపు పొందిన శ్యామల రావును నియమించారు. ఆయన బాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుంచి అన్నప్రసాద నాణ్యత పై దృష్టి పెట్టారు. దీంతో భక్తులకు నాణ్యతతో కూడిన అన్న ప్రసాదం అందుతోంది.టిడిపి ప్రభుత్వాలు తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నప్రసాద నాణ్యతను పెద్దపీట వేసేవి. 1985లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత తిరుపతిలో అన్నప్రసాదశాలలు ఏర్పాటు చేశారు. అవి క్రమేపి విస్తరిస్తూ వచ్చాయి. భక్తుల కడుపు నింపేందుకు ప్రయత్నించేవి.మొత్తానికైతే టిడిపి అధికారంలోకి వచ్చింది. తిరుమలలో భక్తులకు నాణ్యమైన అన్న ప్రసాదం అందుతుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.తిరుమల, తిరుపతిలలో పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని పెంచడం, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా దశాబ్దాల నాటి యంత్రాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, అన్నప్రసాదం నాణ్యతను పెంచేందుకు ఫుడ్ కన్సల్టెంట్‌ను నియమించడం వంటి అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా అమలు చేసేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు.

# ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం

**విజయవాడ :** ప్రవీణ్ ప్రకాష్.. జగన్ అస్మదీయ అధికారి. అత్యంత వీర విధేయుడు. జగన్ ముందు వంగి వంగి నమస్కారాలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. సీనియారిటీ, సిన్సియారిటీ అధికారిగా పేరు తెచ్చుకున్న ఈయన.. గత ఐదేళ్ల వైసిపి పాలనలో మాత్రం ఎన్నెన్నో విమర్శలను మూటగట్టుకున్నారు. ముఖ్యంగా విద్యాశాఖలో అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఇబ్బంది పెట్టారన్న అపవాదులు మూటగట్టుకున్నారు. ప్రభుత్వ పెద్దలతో అంటగాకినట్లు ఈయనపై ఆరోపణలు ఉన్నాయి. అందుకే చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈయనపై వేటు పడింది. సాధారణ పరిపాలన శాఖకు ప్రభుత్వం సరెండర్ చేసింది. అయితే ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారు ప్రవీణ్ ప్రకాష్. పాఠశాల విద్యాశాఖలో తాను ఎవరిని అవమానించలేదని.. ఎవరికైనా అలా అనిపిస్తే వారికి చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని పశ్చాత్తాపం ప్రకటించారు ఆయన.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ ప్రవీణ్ ప్రకాష్ కు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చారు. కీలకమైన పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. అయితే విద్యాసంస్కరణలో భాగంగా విద్యా శాఖలో ఎన్నెన్నో మార్పులు జరిగాయి. అయితే పూటకో జీవో, ఉత్తర్వులతో విద్యాశాఖ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి నెల ఒక జిల్లాను సందర్శించి హడలెత్తించారు ప్రవీణ్ ప్రకాష్. అధికారులపై బదిలీ వేటు వేయడం, చర్యలు తీసుకోవడం, ఉపాధ్యాయులను తప్పు పట్టడం, ఆకస్మిక తనిఖీలు.. ఇలా ఒకటేమిటి చాలా విద్యలు ప్రదర్శించారు ప్రవీణ్ ప్రకాష్. కనీసం విద్యాశాఖ అధికారుల వెర్షన్ కూడా వినేవారు కాదు. అప్పటికప్పుడు కఠిన చర్యలకు ఉపక్రమించేవారు. అయితే ఇదంతా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా విద్యాశాఖలో అధికారులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ వ్యతిరేక వర్గాలుగా ముద్రపడ్డారు. వారిపై ప్రవీణ్ ప్రకాష్ ద్వారా ప్రభుత్వం కక్ష సాధించిందన్న ఆరోపణలు ఉన్నాయి.టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నలుగురు కీలక అధికారులపై వేటు పడింది. అందులో ప్రవీణ్ ప్రకాష్ ఒకరు. గత ఐదేళ్లుగా ప్రవీణ్ ప్రకాష్ తీరుతో ఇబ్బంది పడిన బాధితులు ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా బయటపడుతున్నారు. తమకు జరిగిన అన్యాయాలను ఏకరువు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రవీణ్ ప్రకాష్ ఒక ప్రత్యేక వీడియో విడుదల చేశారు.' గత ఏడాదిన్నరలో ఎన్నో నేర్చుకున్నాను. విద్యాశాఖ పురోగతి కోసమే కృషి చేశాను. నేను తనిఖీలతో ఉపాధ్యాయులు, సిబ్బందిని అవమానించాను అంటూ సామాజిక మాధ్యమాల్లో ఎన్నో వచ్చాయి. అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకే అలా మాట్లాడాను. ఎవర్ని అవమానించేందుకు అలా చేయలేదు. ఎవరైనా అలా భావిస్తే చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను. దయచేసి వాటిని మనసులో ఉంచుకోకండి. మరో మనిషిని అవమానించే గుణం నాకు లేదు' అని వీడియోలో స్పష్టం చేశారు.అయితే వైసీపీ సర్కార్లో కీలక అధికారులు చేసిన పుణ్యమా అని ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. ముఖ్యంగా విద్యాశాఖకు సంబంధించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారడం వెనుక ప్రవీణ్ ప్రకాష్ చర్యలు ఉన్నాయి. ఆయన తీరుతో విసిగి వేశారి పోయిన వారు ప్రభుత్వ వ్యతిరేకులుగా మారిపోయారు.

ఆయన చర్యల పుణ్యమా అని వైసిపి మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం వ్యక్తం చేసినా.. పార్టీ పరంగా వైసిపికి, వ్యక్తిగతంగా ప్రవీణ్ ప్రకాష్ కు జరగాల్సిన నష్టం జరిగిపోయింది

# తాడేపల్లిలో వైసీపీ కార్యాలయం కూల్చివేత

**విజయవాడ :** నిబంధనలకు విరుద్ధంగా ఉందని అమరావతిలోని తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని సీఆర్డీఏ అధికారులు కూల్చేశారు. శనివారం వేకువ జామున పోలీసుల పహారా మధ్య పడగొట్టేశారు. సీతానగరం వద్ద ఉన్న వైసీపీ కార్యలయాన్ని ఐదు గంటల ప్రాంతంలో ప్రొక్లెయినర్లు, బుల్డోజర్లతో సీఆర్డిఏ అధికారులు కూల్చేశారు. ఇది ఫస్ట్ ఫ్లోర్ శ్లాబ్ వేయడానికి సిద్ధమవుతున్న టైంలో అధికారులు చర్యలు తీసుకున్నారు. నీటిపారుదల శాఖ స్థలంలో భవనం నిర్మించారని అందుకే చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నారు. బోట్ యార్డుగా ఉపయోగించే స్థలాన్ని తాను అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి తక్కువ లీజుతో కట్టబెట్టారని అది చట్టవిరుద్ధమనే ఇప్పుడు చర్యలు తీసుకున్నామని అధికార టీడీపీ చెబుతోంది. దీనిపై ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్టు కూడా పేర్కొంటున్నారు. కూల్చే టైంలో అటుగా కార్యకర్తలు వేరే నేతలు రాకుండా పోలీసులు చర్యలు తీసుకున్నా భారీ భద్రత మధ్య కూల్చివేతలు సాగాయి. సీఆర్డీఏ అధికారులు కూల్చే టైంలోనే వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో తొందరపాటు చర్యలు వద్దని కోర్టు నుంచి ఆదేశాలు వచ్చాయి. ఇంతలోనే అధికారులు పని పూర్తి చేశారు. దీని?ప వైసీపీ నేతలు మండిపడుతున్నారు. ఇది చంద్రబాబు ఇంటికి సమీపంలో ఉందన్న కారణంతోనే కూల్చేశారని ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఐదేళ్ల పాలన ఎలా ఉంటుందో చంద్రబాబు శాంపిల్‌గా చూపించారని అన్నారు మాజీ సీఎం జగన్. దేశంలోని ప్రజాస్వామ్యులంతా ఈ ఘోరాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. "ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారు. ఒక నియంతలా తాడేపల్లిలో దాదాపు పూర్తికావొచ్చిన వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారు. హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా కనుమరుగైపోయాయి. ఎన్నికల తర్వాత చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో రక్తాన్ని పారిస్తున్న చంద్రబాబు, ఈ ఘటన ద్వారా ఈ ఐదేళ్లపాటు పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చారు. ఈ బెదిరింపులకు, ఈ కక్షసాధింపు చర్యలకు వైసీపీ తలొగ్గేది లేదు, వెన్నుచూపేది అంతకన్నా లేదు. ప్రజల తరఫున, ప్రజల కోసం, ప్రజల తోడుగా గట్టిపోరాటాలు చేస్తాం. దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా చంద్రబాబు దుశ్చర్యల్ని ఖండించాలని కోరుతున్నాను." అని జగన్ ట్వీట్ చేశారు.

# మహిపాల్ రెడ్డిపై ఈడీ కేసు

**హైదరాబాద్ :** పటాన్ చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇళ్లు, ఆస్తులపై సోదాలు చేసిన ఈడీ సంచలన ప్రకటన చేసింది. మైనింగ్ పేరుతో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మహిపాల్ రెడ్డి రూ.300 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు నిర్ధారణకు వచ్చారు. మైనింగ్ వ్యవహారంలో వీరి ద్వారా రూ.39 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం చేకూరినట్లు అధికారులు గుర్తించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడి ఇల్లు, ఆఫీసులపై ఈడీ గత రెండు రోజులుగా సోదాలు చేపట్టింది. మనీ లాండరింగ్, హవాలా అనుమానాలతో ఈడీ ఆకస్మిక సోదాలు చేసింది. రియల్ ఎస్టేట్ లో ఈ డబ్బు పెట్టారని గుర్తించిన ఈడీ సోదాలు పూర్తయ్యాక దీనిపై ఓ ప్రకటన చేసింది.మహిపాల్ రెడ్డి మైనింగ్ పేరుతో భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారని, దాని విలువ దాదాపు రూ. 300 కోట్ల మేర ఉంటుందని ఈడీ భావిస్తోంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరులు చేసిన చర్యల కారణంగా ప్రభుత్వానికి రూ. 39 కోట్లు నష్టం వాటిల్లిందని ఈడీ పేర్కొంది. అక్రమంగా సంపాదించిన డబ్బును ఆపై రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్ట్ చేశారని.. కొంత డబ్బు బ్యాంక్ అకౌంట్లలో ట్రాన్స్ క్షన్ చేసినట్లు గుర్తించామని ఓ ప్రకటనలో ఈడీ అధికారులు ప్రకటించారు. తాము చేపట్టిన సోదాలతో రూ.19 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బినామీల పేర్ల మీద ట్రాన్సాక్షన్స్ జరిపారని, కొన్ని బ్యాంక్ లాకర్స్‌ని తెరిచి పూర్తి స్థాయిలో లెక్క కట్టాల్సి ఉందన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇంటికి మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెళ్లి వారిని పరామర్శించారు. ఈడీ తనిఖీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో హరీష్ రావు వెంటన బీఆర్ఎస్ నేతలు సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాణిక్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి ఉన్నారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను దర్యాప్తు సంస్థలైన ఈడీ, ఐటీ దాడులతో వేదిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఎలాంటి అవినీతి ఆస్తులు దొరకలేదని, కానీ తమ ఎమ్మెల్యేలను భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. 'బిహార్, గుజరాత్ లలో నీట్‌రాష్ట్రంలో లక్షల విద్యార్థులు నీట్ పరీక్ష వ్రాశారు, వారిభవిష్యత్తు అయోమంలో ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒత్తిడికి గురి చేస్తుంది. అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెదిరింపు ధోరణినికి పాల్పడుతున్నారు. మా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నారు. ఆయన ఏ తప్పు చేయలేదు.. ఈడీకి ఏలాంటి అక్రమ ఆస్తులు దొరకలేదు. కానీ ఇంట్లో చిన్న పిల్లలు ఏడుస్తున్నా కర్కశంగా ఈడీ దాడులు చేయటం దారుణం. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు' హరీష్ రావు.

## ఈపూరు పాలెంలో

# హత్యాచారం

### - సీఎం సీరియస్ ... - నేర స్థలికి హోంమంత్రి

**బాపట్ల** చీరాల మండలం ఈపూరుపాలెంలో గుర్తుతెలియని దుండగులు దారుణంగా హతమార్చారు. రైల్వే పట్టాలపై పడవేశారు. ఆ యువతిని అత్యాచారం చేసి హతమార్చినట్టు ఘటనా స్థలిలో ఆధారాలు కనిపిస్తున్నాయి. డెడ్ బాడీని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. యువతి శరీరంపై తీవ్ర గాయాలు ఉన్నాయి. ఆమెను తీవ్రంగా హింసించి క్రూరంగా హతమార్చినట్టు స్థానికులు భావిస్తున్నారు. నేర స్థలికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెళ్లారు. బాధిత యువతి నెల్లూరు జిల్లా వాసి. సుచరితగా గుర్తించారు.

### కదలిన యంత్రాంగం

బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెంలో సుచరిత హత్య కేసుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. హత్య జరిగిన ప్రాంతానికి వెళ్లాలని హోంమంత్రి వంగలపూడి అనితను ఆదేశించారు. వెంటనే ఘటన ప్రాంతానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని కలవాలని, ప్రభుత్వం తరపున మృతురాలి కుటుంబానికి అండగా ఉండాలని హోంమంత్రికి సీఎం ఆదేశాలు జారీ చేశారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు సీఎం చంద్రబాబు. దర్యాప్తులో అలసత్వం లేకుండా.. జాప్యం జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశాలతో హత్య జరిగిన ఈపురుపాలేనికి హోంమంత్రి అనిత బయలుదేరారు. ఈ హత్యోందంతాన్ని సీరియస్ గా తీసుకోవాలని డీజీపీ తిరుమలరావును ఆదేశించారు.

## బిసి సంక్షేమ వసతి గృహాన్ని

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.సవిత

**విజయవాడ :** విజయవాడలోని విద్యుత్ కాలనీలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాలను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం,హాస్టల్లోని మౌలిక సదుపాయాల ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ పరిసరాలను భోజనశాల,వంట గదులను మంత్రి పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.భోజనశాల, వంట గదులను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు.ఆహార పదార్థాల నాణ్యతపైని అరా తీశారు.విద్యార్థులు నిద్రించే రూములు వారు ఉపయోగించే మరుగు దోడ్లు పరిశుభ్రంగా లేకపోవడంతో వార్డెన్ ను మంత్రి సవిత మందలించారు.ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణంపై విద్యార్థులను నేరుగా అడిగి తెల్సుకున్నారు.విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత లేకపోవడంతో పైనా ఆగ్రహం వ్యక్తం చేసారు. పద్ధతి మార్చుకోవాలని వార్డెన్ ను మంత్రి హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడుతూ అందరూ బాగా చదువుకుని ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.తదుపరి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వసతి గృహంలో ఏ సమస్య ఉన్న నేరుగా తనకు ఫోన్ చేయమని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండ్లపై ధరల బాంబు...

**వరంగల్ :** తెలంగాణ ప్రభుత్వం మందుబాబులకు షాక్ ఇవ్వనుందా..? మద్యం ధరలను పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఓ పక్క రాష్ట్రంలో కావాల్సిన బ్రాండ్ల మద్యం, బీర్లు దొరకడం లేదని మందుబాబులు ఆందోళన చెందుతుంటే మరో పక్క మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.సాధారణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రాష్ట్రంలో మద్యం ధరలు పెరుగుతూ ఉంటాయి. రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో మద్యం ధరలను పెంచింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం ధరలను పెంచేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం.అన్ని బ్రాండ్ల లిక్కర్ ధరల మీద 20 నుంచి 25 శాతం వరకు ధరలు పెరిగే అవకాశం ఉంది. బీర్ల పైన రూ.10 నుంచి రూ.15 మేరకు పెరగనున్నట్లు తెలుస్తోంది. ధరలను పెంచినట్లయితే.. ఏటా ప్రభుత్వానికి మూడు నుంచి మూడున్నర వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ ఏడాది మార్చిలోనే ధరలను పెంచాల్సి ఉండగా.. లోక్‌సభ ఎన్నికల కారణంగా వాయిదా పడినట్లు తెలుస్తోంది.ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.35వేల కోట్ల ఆదాయం వస్తోంది. ఇప్పుడు ధరలను పెంచితే ఏటా దాదాపు రూ.40వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చిన ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు వినియోగించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రజాప్రశ్న



# ఇక లేటుకు రేటు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీసులకు సమయానికి రావటం చాలా అరుదు. చాలా తక్కువ మంది మాత్రమే సమయ వేళలను సరిగా పాటిస్తుంటారని మనందరికీ తెలిసిందే. అయితే ఈ అలసత్వానికి చెక్ పెట్టేందుకు మోదీ సర్కార్ 3.0లో ముందడుగు వేసింది. తాజాగా దీనికి సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రభుత్వ ఉద్యోగులకు భారీ షాక్ కలిగిస్తున్నాయి. ఉద్యోగుల సమయపాలనకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు వెలువరించింది. ఆఫీసుకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై కేంద్ర సిబ్బంది శిక్షణ విభాగం కొరడా ఝులిపించింది. నిర్దేశిత సమయానికి మించి గరిష్టంగా పావుగంట మాత్రమే అనుమతి ఉంటుందని, దేశవ్యాప్తంగా ఉద్యోగులు ఉదయం 9.15 గంటల్లోపు కార్యాలయాలకు వచ్చి, హాజరు వేయాల్సిందేనని స్పష్టం చేసింది. సీనియర్ అధికారులు సహా ఉద్యోగులందరికీ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలుచేయాలని ఉత్తర్వుల్లో సూచించింది. నాలుగేళ్ల కిందట కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో బయోమెట్రిక్ హాజరు విషయంలో సడలింపులు ఇచ్చింది. ప్రస్తుతం మళ్లీ దీనిని తప్పనిసరి చేసింది. ఎవరైనా ఉదయం 9.15 గంటలు దాటిన తర్వాత వస్తే సగం రోజు సాధారణ సెలవుగా పరిగణిస్తామని వెల్లడించింది.

"ఏదైనా కారణంతో ఉద్యోగి కార్యాలయానికి రాకుంటే ముందుగానే సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది.. సాధారణ సెలవు కోసం దరఖాస్తు చేసుకోవాలి" అని ఉత్తర్వుల్లో పేర్కొంది. తమ తమ పరిధిలోని ఉద్యోగుల హాజరు, సమయపాలనను ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ పనిచేస్తాయి. కానీ, జూనియర్ స్థాయి ఉద్యోగులు ఆలస్యంగా వచ్చి, త్వరగా వెళ్లిపోవడం సర్వసాధారణంగా మారిపోయింది. దీంతో పనులకోసం ఆఫీసులకు వచ్చిన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతుంటారు. అయితే, తాము రాత్రి 7 గంటల వరకు ఉంటున్నామని, తమకు నిర్ణీత కార్యాలయ వేళలు లేవని సీనియర్ అధికారులు వాపోతున్నారు. అంతేకాదు, కరోనా తర్వాత ఎలక్ట్రానిక్ ఫైల్స్ వ్యవస్థ అందుబాటులోకి రావడంతో సెలవులు, వీక్లీ ఆఫ్ రోజు కూడా పనిచేయాల్సి వస్తుందని చెబుతున్నారు. కాగా, 2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆఫీసు వేళలను అమలు చేయాలని ఆదేశించారు. అయితే, దీనిని ఉద్యోగులు తీవ్రంగా ప్రతిఘటించడంతో వెనక్కి తగ్గారు.ఇక, కోవిడ్‌కు ముందు బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ తీసుకురాగా సీనియర్ అధికారులు క్యూలో నిలబడే అవసరం లేకుండా వారి టేబుల్‌పై బయోమెట్రిక్ పరికరాలను అమర్చారు. తాజా ఉత్తర్వులు బయోమెట్రిక్ హజరును పునరుద్ధరించాలని గతేడాది జారీ చేసిన ఆదేశాలకు కొనసాగింపు. కోవిడ్ వ్యాప్తి అదుపులోకి వచ్చిన తర్వాత ఫిబ్రవరి 2022లో పునఃప్రారంభించారు. 'అదేపనిగా ఆలస్యంగా రావడం ఆఫీసు నుంచి త్వరగా వెళ్లిపోవడం వంటివి తీవ్రంగా పరిగణించాలి వాటిపై చర్యలు తీసుకోవచ్చు' ఉత్తర్వులో స్పష్టం చేశారు.బయోమెట్రిక్ విధానం అమలు చేయని పలు విభాగాల్లోని ఉద్యోగులు ఆలస్యంగా రావడం, ఆఫీసులు ఎగ్గొట్టడం వంటివి చేస్తారు. తాజా ఆదేశాలు అలాంటి వారికి అడ్డుకట్టవేస్తాయని భావిస్తున్నారు.

# దక్షిణాదిన చాపకింద నీరులా విస్తరిస్తున్న బీజేపీ

తెచ్చుకుంటే ఇప్పుడు 17 సీట్లకు పరిమితమై 46.09 శాతం ఓట్లు తెచ్చుకోగలిగింది. అయితే జత కలిసిన జేడీఎస్ 5.64 శాతం ఓట్లు తెచ్చుకోవడంతో మొత్తం ఎన్‌డిఏ ఓట్ల శాతం 51.73 అయింది. అంటే బలం నిలబడినట్లే.

### తమిళనాడు, కేరళల్లో వేళ్లూనుకుంటున్న బీజేపీ

తమిళనాడులో బీజేపీ ఒక్క సీటు కూడా తెచ్చుకోలేకపోయింది. 2019లో అయిదు సీట్లకు పోటీ చేసిన బిజెపి ఓట్ల శాతం 3.66 శాతం అయితే ఇప్పుడు 11.24 శాతానికి పెరిగింది. పది నియోజక వర్గాలలో బిజెపి రెండవ స్థానంలో వచ్చింది. అంటే కొన్ని సీట్లలో అది ఎఐడిఎంకె ఓట్లను తెచ్చుకోగలిగిందని అర్థమవుతుంది. కేరళలో బిజెపి త్రిసూర్ సీటు గెలిచి మొదటిసారి ఒక లోక్‌సభ స్థానం పొందగలిగింది. 2019లో 12.9 శాతం ఓట్ల శాతం వుంటే ఇప్పుడు 16.67 శాతానికి పెరిగింది. మొత్తం ఎన్‌డిఎ వాటా 19.2 శాతానికి అంటే కేరళలో ఎన్నడూ రానంత అధికంగా పెరిగింది. బిజెపి చాలా బలహీనంగా వున్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పొత్తు వల్ల లాభపడింది. 2019లో కేవలం 0.96 శాతం ఓట్లు మాత్రమే తెచ్చుకున్న ఆ పార్టీ ఇప్పుడు మూడు పార్లమెంటు సీట్లు గణనీయమైన ఓట్లను సాధించింది.

### వచ్చే ఐదేళ్లలో బీజేపీ మరింత బలపడే అవకాశం

బీజేపీ కర్ణాటకలో రెండు దశాబ్దాల కిందటే బీజేపీ బలమైన పునాది ఏర్పర్చుకుంది. మిగిలిన దక్షిణాది రాష్ట్రాలలో కూడా నెమ్మదిగా అప్పుడప్పుడూ ఆగుతూనైనా బిజెపి ముందుకు సాగుతున్నది. బీజేపీ రాజకీయాలు చాలా దూరదృష్టితో ఉంటాయి. వచ్చే ఎన్నికల నాటికి హిందీ రాష్ట్రాల్లో దెబ్బతిన్నా సౌత్ లో భారీ విజయాలతో నాలుగోసారి గెలవాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్లాన్ చేసుకుటున్నారు. దక్షిణాదిలో ఆ పార్టీ వ్యూహం అదే నిరూపిస్తోంది.

# 24న ఏపీ కేబినెట్ మొదటి భేటీ

గత ఐదేళ్లలో ఎప్పుడూ లేనంత విధ్వంసం జరిగిందని తెలుగుదేశం పార్టీ నేతలు అంటున్నారు. ఆ విధ్వంసం ఏపీకి, ప్రజలకు ఎంత నష్టం జరిగిందో ప్రజల ముందు పెడతామని చంద్రబాబు చెబుతున్నారు. ఈ క్రమంలో ఈ సారి అసెంబ్లీ సమావేశాలు సుదీర్ఘంగా సాగనున్నాయి. కేబినెట్ లో నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో మొత్త శ్వేతపత్రాలు ప్రకటించనున్నారు. జూలైలో పూర్తి స్థాయి బడ్జెట్ ను కూడా ప్రవేశ పెట్టాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల కారణంగా గత ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ ను మాత్రమే ప్రవేశ పెట్టింది. కొత్త ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టాల్సి ఉంది.

### పూర్తి స్థాయి బడ్జెట్ పైనా కసరత్తు

కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలకు తగ్గట్లుగా పథకాలకు నిధులు కేటాయించనున్నారు. పోలవరం, అమరావతితో పాటు రోడ్ల నిర్మాణం వంటి వాటికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వనుంది. అలాగే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ వంటివాటిపైనా నిర్ణయం తీసుకోనున్నారు. తొలి కేబినెట్ భేటీలో తీసుకునే నిర్ణయాలపై అందుకే ఆసక్తి ఏర్పడింది.

# చంద్రబాబుతోనే పోటీ

అందుతాయనేలా తీర్చిదిద్దుతామన్నారు.

### పేదలకు క్యాన్సర్ వైద్యం అందిస్తున్న బసవతారకం ఆస్పత్రి

ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషమని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణం చేశారన్నారు. ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారని అభినందించారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనస్సు స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారన్నారు. పేదలకు క్యాన్సర్ వ్యాధి నుంచి బయటపడేయడానికి, వైద్యరంగానికి విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారకం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### చంద్రబాబుతో పోటీ పడి పని చేసే అవకాశం వచ్చింది

ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణకు హామీ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీ పడి పని చేసే అవకాశం తనకు వచ్చిందని అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు. రాజకీయం, సంక్షేమం ఎన్టీఆర్ వారసత్వంగా ఇచ్చారు.

### ఎన్టీఆర్ మూడో తరం కూడా సక్సెస్ కావాలి

ఎన్టీఆర్ రెండు కిలోల రూపాయల బియ్యం, బసవతారకం ఆసుపత్రిని నిర్మించి పేదలను అండగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు.

నందమూరి తారక రామారావు సతీమణి, బాలకృష్ణ తల్లి బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారు. అప్పట్లో క్యాన్సర్ వైద్యం అంతగా అందుబాటులో లేదు. ఈ కారణంగా క్యాన్సర్ బారిన పడిన పేదలు చికిత్స తీసుకోలేని పరిస్థితి ఉంటుంది. అందుకే పేదలకు వైద్య సాయం అందించేందుకు ఎన్టీఆర్ ఈ బసవతారకం ఆస్పత్రిని ప్రారంభించారు. విరాళాలతో నడిచే ఈ ఆస్పత్రిలో పేదలకు చాలా తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుంది. అందుకే ఇప్పుడు ప్రభుత్వాలు ప్రోత్సహిస్తూ ఉంటాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్యాన్సర్ రోగులు వచ్చి చికిత్స పొందుతూ ఉంటారు.

# ఏపీ స్పీకర్‌గా అయ్యన్న బాధ్యతల స్వీకరణ

కొత్త స్పీకర్ అయ్యన్నపాత్రుడు తొలిరోజే సంచలన నిర్ణయంపై తొలి సంతకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో మూడు ఛానళ్లపై విధించిన నిషేధాన్ని ఎత్తేసే ఫైలుపై సంతకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ పదవి రావడం సంతోషంగా ఉందని అయ్యన్న తెలిపారు. సీనియారిటీ ఉంది కాబట్టే చంద్రబాబు స్పీకర్ పదవి ఇచ్చారన్నారు. సభను హుందాతనంగా గౌరవంగా నడపడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో తాను మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు తమకు ట్రైనింగ్ ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఈసారి అసెంబ్లీలో 88 మంది కొత్త ఎమ్మెల్యేలు ఉన్నారని, వారికి వారికి ట్రైనింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సభలో ప్రవేశపెట్టే బడ్జెట్, క్వశ్చన్ అవర్, జీరో వన్ వంటి విషయాల పైన అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గతంలో సభను ఏ విధంగా నడిపారో చూశామన్నారు. మాజీ సీఎం జగన్ పై స్పందిస్తూ జగన్ ప్రతిపక్ష నేతకాదని, ప్రతిపక్ష హోదా ఆయనకు లేదని తేల్చిచెప్పేశారు. సాధారణ సభ్యులకు కేటాయించిన సమయాన్ని మాత్రమే ఆయనకూ ఇస్తామన్నారు. అలాగే తన గురించి జగన్ మాట్లాడిన మాటలు, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆయన గురించి తన దగ్గర ప్రస్తావన తేవద్దని తేల్చిచెప్పేశారు. గతంలో మీడియా మీద ఆంక్షలు పెట్టి అడ్డుకున్నారని, ఇప్పుడు మీడియా మీద ఆంక్షలు ఎత్తివేస్తూ తొలి సంతకం పెట్టానని తెలిపారు. వాళ్లు చేశారు కదా అని తాము మీడియా మీద ఆంక్షలు పెట్టబోమన్నారు.

# సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత కేంద్రానిది

విపక్షాలు రాజకీయం కోసం ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. సింగరేణి దేశంలోని ఉన్నతమైన ప్రభుత్వరంగ సంస్థల్లో ఒకటని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోపభూయిష్ట నిర్ణయాలతో సింగరేణిని ఆర్థికంగా, నైతికంగా దెబ్బతీసిందని ఆరోపించారు. చాలావరకు నదీ తీర ప్రాంతాల్లో బొగ్గు లభ్యమవుతుందన్నారు. బొగ్గును వెలికితీసే ప్రయత్నం చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. నీట్ పరీక్ష వివాదంపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. నీట్ పరీక్షలో ఎలాంటి లీక్ కాలేదన్నారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రం మాత్రమే ఇచ్చారన్నారు. ఆ విషయంలోనూ చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి హామీలను అమలు చేయడం లేదన్నారు. కేవలం ఉచిత ఆర్టీసీ బస్సు హామీని మాత్రమే అమలు చేశారన్నారు. ఇతర హామీలను అన్నింటిని విస్మరించారని మండిపడ్డారు.

# నిరుద్యోగ సమస్యలపై హరీష్ లేఖాస్త్రం

అనుకున్నాను. క్యాబినెట్ సమావేశంలో వారికి న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని ఎదురుచూశాం. కానీ అందరి ఆశలు అడియాశలు చేసేలా, నిరాశలోకి నెట్టేసేలా గ్రూప్ అభ్యర్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండా క్యాబినెట్ సమావేశం ముగించారంటూ హరీశ్‌రావు నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వివిధ శాఖల్లో లక్ష అరవై వేల ఉద్యోగాలు భర్తీ చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అంతకన్నా ఎక్కువ ఉద్యోగాలు ఇస్తుందని నమ్మి మీకు ఓటేశారని, అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఆరు నెలలు దాటిందని అయిన ఉద్యోగాలు ఇవ్వలేకపోయారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.మీరు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు మొదటి క్యాబినెట్లోనే నిర్ణయం తీసుకుంటామని మీ మేనిఫెస్టోలో ఘనంగా ప్రకటించారు. 25 వేల టీచర్ పోస్టులలో డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని నిరుద్యోగులను నమ్మించారు. కానీ ఆచరణలో అందుకు భిన్నంగా 11 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి మోసం చేశారు. మీరు మేనిఫెస్టోలో చెప్పిన దానికి కట్టుబడి మొత్తం ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారు. మీరు అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకున్న బకాయి మొత్తం సహా నిరుద్యోగ భృతిని నెలనెలా చెల్లించాలని కోరుతున్నాను.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 46 రద్దు చేస్తామని నిరుద్యోగులను నమ్మించారు. కానీ అధికారంలోకి వచ్చినంక వారిని నట్టేటముంచి జి.వో 46ప్రకారమే నియామక ప్రక్రియ పూర్తిచేశారు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రభుత్వం వెంటనే జీవో 46 ద్వారా ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు నిరుద్యోగ యువతకు మీరు ఇచ్చిన వాగ్దానాలను గుర్తుచేసేందుకు, తద్వారా వారి ప్రయోజనాలను కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# పాలనలో 'పవనిజం'

మాచవరం పోలీస్ స్టేషన్‌కు పంపించారు. ఈ కేసుతో పాటు జనవాణి కార్యక్రమంలో బాధలు చెప్పుకునేందుకు వచ్చిన పలువురు సమస్యలను పవన్ సావధానంగా విన్నారు. ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం

జరిమానాలపై వేస్తున్న వడ్డీ ఎత్తివేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. సీజీఎస్టీ చట్టంలో సవరణలకు జీఎస్టీ కౌన్సిల్ ప్రతిపాదించిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక, అన్ని కార్టన్ బాక్సులపై జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయించామని చెప్పారు. ఆపిల్, ఇతర పండ్ల వ్యాపారులకు ఈ నిర్ణయంతో మేలు కలుగుతుందని, ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ లోని ఆపిల్ సాగుదారులకు లాభిస్తుందని అన్నారు.

స్ప్రింకర్లపై జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ నిర్ణయం వ్యవసాయరంగానికి ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు. అల్యూమినియం, స్టీల్ పాల క్యాన్లపై, సోలార్ కుక్కర్లపై కూడా జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. రైల్వే ప్లాట్ ఫాం టికెట్లు, రైల్వే శాఖ అందించే వెయిటింగ్ రూమ్ సేవలు, రిటైరింగ్ రూమ్ సేవలు, సామాన్లు భద్రపరుచుకునే సౌలభ్యం, రైల్వే శాఖ ప్లాట్ ఫాంలపై అందించే బ్యాటరీ ఆధారిత వాహన సేవలను కూడా జీఎస్టీ నుంచి మినహాయించనున్నట్టు తెలిపారు. ఇక, రేట్ రేషనలైజేషన్ మంత్రుల సంఘం చైర్మన్ గా బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరిని నియమించినట్టు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. పెట్రోలు, డీజిల్ ను గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకొస్తారా అని అంతా ఎదురుచూస్తున్నారు. ఢిల్లీలో జరిగిన జీఎస్టీ 53వ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పెట్రోల్, డీజిల్ ఇంకా జీఎస్టీ కింద లేవని, కానీ వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. అయితే పెట్రోల్, డీజిల్ లను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలా, వద్దా అనేది రాష్ట్రాల నిర్ణయంపై ఆధారపడి ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

### కేంద్రానికి ఓకే, తుది నిర్ణయం రాష్ట్రాలదే

పెట్రోల్, డీజిల్ లపై జీఎస్టీ లేదు కానీ, ఏటీఎఫ్‌తో పాటు, వ్యాట్, సెంట్రల్ సేల్స్ టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ ఉంటాయన్నారు. 'జీఎస్టీ తెచ్చిన సమయంలో అప్పటి ఆర్థిక మంత్రి దీనిపై అంతగా ఆలోచించలేదు. కానీ ఇవి జీఎస్టీ పరిధిలో బెటర్ అని భావించేవారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇదే ఆలోచనతో ఉంది. అయితే పెట్రోల్, డీజిల్ జీఎస్టీలోకి తేవాలా, వద్దా అనే విషయంపై తుది నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలదే. పెట్రోల్, డీజిల్ ధరలు రాష్ట్రాన్ని బట్టి మారుతూ ఉంటాయని' జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్ అనంతరం నిర్మలా సీతారామన్ ఈ విషయాలు షేర్ చేసుకున్నారు. జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్, నేచురల్ గ్యాస్ లను తీసుకురావాలనే డిమాండ్ చాలా కాలం నుంచే ఉంది. జీఎస్టీలో గరిష్టం అయిన 28 శాతం పన్ను పరిధిలోకి పెట్రోల్, డీజిల్ ఇంధనాలను తీసుకొస్తే ప్రజలకు ధరల నుంచి ఊరట కలుగుతుంది.

పలు రకాల పన్నులకు బదులుగా కేవలం జీఎస్టీ విధించినట్లయితే ఈ ఇంధనాల ధరలు దిగిరానున్నాయి. దాంతో ఖర్చులు తగ్గి, వాహనదారులకు నేరుగా ప్రయోజనం చేకూరుతుంది. పరోక్షంగా పెట్రోల్, డీజిల్ లపై ఆధారపడి పెరుగుతున్న నిత్యావసర సరుకులు, ఇతర ఉత్పత్తుల ధరలు దిగొస్తాయి. ప్రజలకు ధరల భారం తగ్గుతుంది, కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం జీఎస్టీ పరిధిలోకి వీటిని తేవడానికి అంగీకరించడం లేదు.

### రాష్ట్రాలకు మంచి ఆదాయ వనరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎక్కువ ఆదాయం అందించే వనరుల్లో పెట్రోలియం ఉత్పత్తులు ఒకటి. రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రోలియం ఉత్పత్తుల నుంచి భారీ ఆదాయం లభిస్తుంది. పలు రాష్ట్రాల ఆదాయంలో పెట్రోల్, డీజిల్ నుంచి వచ్చేవి 10 నుంచి గరిష్టంగా 17 శాతం వరకు లభిస్తోంది. దాంతో రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు అందుకే ఆసక్తి చూపించవు. పెట్రోల్, డీజిల్ పై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు దేశంలో అత్యధిక వ్యాట్ విధిస్తున్నాయి. దేశంలోనే అత్యధికంగా 35 శాతం వ్యాట్ తెలంగాణలో వసూలు చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 31 శాతం వ్యాట్ వసూలు చేస్తున్నారు.

# రాంగ్ రూటులో వెళ్తున్నారా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ వాహనదారులకు బిగ్ అలర్ట్. నగరంలో విపరీతంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ ను కంట్రోల్ చేసేందుకు అటు ప్రభుత్వం, ఇటు పోలీసులు రకరకాల చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు కఠిన నిబంధనలు కూడా పెడుతున్నారు పోలీసులు. నిబంధనలు పాటించని వాహనదారులపై జరిమానాలు, కఠిన చర్యలతో ఇప్పటికే కొరడా ఝుళిపిస్తున్నారు. అయితే ఇన్ని చర్యలు తీసుకున్నా కఠిన నిబంధనలు పెట్టినా కొందరు వాహనదారులు మాత్రం ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇలా నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తూ ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్న వారి వల్లే ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడటమే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. అందులోనూ రాంగ్ రూట్లలో వెళ్లే వారి వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని గుర్తించిన పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ట్రాఫిక్ నిబంధనల విషయంలో మరింత కఠినంగా వ్యవహించేందుకు పోలీసులు నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు యాక్షన్‌లోకి కూడా దిగారు. ఈ నేపథ్యంలోనే రంగంలోకి దిగిన సైబరాబాద్ పోలీసులు రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిని డైరెక్టుగా జైలుకు పంపించేందుకు సిద్ధమయ్యారు. రాంగ్ రూట్‌లో వెళ్లేవారిపై 336 సెక్షన్ కింద కేసు ఫైల్ చేస్తున్నారు. రాంగ్‌రూట్‌లో వచ్చి పట్టుబడిన వాహనదారులపై అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయటమే కాకుండా చార్జిషీట్ కూడా ఫైల్ చేస్తుండటం గమనార్హం. ఈ క్రమంలోనే.. శుక్రవారం ఒక్కరోజే సైబరాబాద్ కమిషనరేట్ జోన్‌లో రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపిన 93 మందిని గుర్తించిన పోలీసులు వారిపై కేసులు నమోదు చేశారు. అందులో 11 మందిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయటం గమనార్హం. ఇందులో అత్యధికంగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో 32 మంది వాహనదారులు రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. పట్టుబడినవారిలో నలుగురు వాహనదారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరోవైపు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు పట్టుబడగా అందులో ఒకరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపడం వల్ల వారికే కాకుండా సరైన దారిలో వెళ్లే వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నట్టు పోలీసులు చెప్తున్నారు. నిబంధనలు ఉల్లఘిస్తున్న వారిపై భారీగా జరిమానాలు వేసినా లాభం లేకుండా పోతుందని పోలీసులు చెప్తున్నారు. అందుకే.. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై సెక్షన్ 336 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసుల్లో వాహనదారులకు మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని పోలీసులు చెప్తున్నారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిని ట్రాక్ చేసేందుకు ఆయా ప్రాంతాల్లో ఏఎన్‌పీఆర్ కెమెరాలను కూడా ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. దీంతో ఎవరెవరు రాంగ్ రూట్‌లో వెళ్తున్నారో, నిబంధనలను అతిక్రమిస్తున్నారన్నది పోలీసులకు ఇట్టే తెలిసిపోనుంది. కాబట్టి వాహనదారులారా బీ అలర్ట్ రాంగ్ రూట్‌లో వెళ్లి జైలు పాలు కావటమో ప్రమాదాల బారిన పడటమో కాకుండా సక్రమమైన మార్గాల్లో వెళ్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఉండాలని పోలీసులు కోరుకుంటున్నారు.

# విలవిలలాడుతున్న మక్కా

**మక్కా :** పవిత్ర మక్కా మాడిపోతుంది. మండే ఎండలకు విలవిలలాడుతోంది. గాలిలో తేమ తగ్గిపోయి, వేడిగాలులు తీవ్రంగా విస్తుండడంతో జనం నరకం చూస్తున్నారు. మక్కా గ్రాండ్ మసీదు వద్ద 51.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడంతో హజ్ యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వేడిగాలులు, తీవ్రమైన ఉక్కపోత వల్ల ఇప్పటివరకు 650 మంది హజ్ యాత్రికులు మృత్యువాత పడ్డారు. హజ్ యాత్ర చరిత్రలో ఇటువంటి విషాదం గతంలో ఎన్నడూ చోటు చేసుకోలేదు. యాత్రికుల మృతి విషయాన్ని సౌదీ దౌత్య వ్యక్తులు ధ్రువీకరించారు. మరణించిన యాత్రికుల్లో 323 మంది ఈజిప్షియన్లు ఉన్నారని తెలుస్తోంది. వేడి గాలులు, ఉక్కపోత వల్ల చనిపోయిన వారి మృతదేహాలను(550 మంది) మక్కాలోని ఆల్ ముయిసెమ్ ఆసుపత్రిలో భద్రపరిచారు.. ఇక జోర్డాన్ ప్రాంతంలో కూడా 60 మంది వరకు చనిపోయారు. గతంలో వేడి గాలుల వల్ల ఈ ప్రాంతంలో 41 మంది చనిపోయారు.. ఇక వివిధ దేశాల లెక్కల ప్రకారం మొత్తంగా హజ్ యాత్రలో వేడిగాలు వల్ల చనిపోయిన వారు 577 మంది అని తెలుస్తోంది.మక్కా ప్రాంతంలో ఇస్లాం ఐదు స్తంభాలలో ఒకటిగా హజ్ నిలుస్తోంది. ముస్లింలు తమ జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ ను దర్శించుకోవాలని భావిస్తారు. దీనికోసం ఎంత కష్టమైనా పడతారు. వాస్తవానికి ఈసారి హజ్ యాత్ర ప్రారంభ సమయంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని.. గతంతో పోల్చితే ఈసారి 0.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరగడం.. వేడి గాలులు తీవ్రంగా ఉండడంతో అది యాత్రికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని సౌదీ అరేబియా అధికారులు అంటున్నారు. మక్కా గ్రాండ్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటడంతో యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఎండ నుంచి, వేడి గాలుల నుంచి తమను తాము కాపాడుకునేందుకు ఈజిప్షియన్లు ఇతర ప్రాంతాలకు పరుగులు తీశారు. దీంతో వారు తప్పిపోయారు. ఈ విషయాన్ని ఈజిప్ట్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌదీ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. అయితే వారందరినీ కూడా వడ దెబ్బ మృతుల కింద సౌదీ అధికారులు ఆ నమోదు చేసినట్టు తెలుస్తోంది. ఇక యాత్రికుల్లో 2000 మంది వడదెబ్బకు గురి కావడంతో.. వారందరికీ స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. గత ఏడాది హజ్ యాత్ర సమయంలో వివిధ దేశాలకు చెందిన 240 మంది యాత్రికులు వడదెబ్బకు గురై మరణించారు..ఈసారి వడ తీవ్రంగా ఉండడంతో మక్కా సమీపంలోని మీనా ప్రాంతంలో పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన సేవకులు యాత్రికులకు శీతల పానీయాలు, ఐస్ క్రీమ్ పంపిణీ చేస్తున్నారు. చల్లని నీళ్లను అందిస్తుండడంతో.. ఒంటిపై పోసుకొని చల్లబరుచుకుంటున్నారు. ఎండ వేడిమి నుంచి యాత్రికులు తమను తాము రక్షించుకునేందుకు గొడుగులు, హైడ్రేట్ డ్రింకులు వాడాలని సూచిస్తున్నారు. అయితే ఆచారంలో భాగంగా మంటూ అరాఫత్ ప్రార్థన సమయంలో యాత్రికులు బహిరంగంగా ఉండాల్సి ఉంటుంది.. అలాంటి సమయంలో పైన వేడి, తీవ్రమైన ఉక్కపోత వల్ల యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం సుమారు 1.8 మిలియన్ల మంది హజ్ యాత్రలో పాల్గొన్నారు. ఇందులో విదేశాల నుంచి 1.6 మిలియన్ల మంది వచ్చారు.. వీరందరికీ సౌదీ అరేబియా ప్రభుత్వం అపారమైన భద్రత కల్పించింది. అయితే ఈసారి ఎండలు పెరగడంతో యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. వడదెబ్బ మృతుల్లో ఎక్కువ శాతం మధుమేహం, రక్తపోటు సంబంధిత వ్యాధులు ఉన్న వారేనని సౌదీ అరేబియా ఆస్పత్రి వర్గాలు అంటున్నాయి

# తెరపైకి మరో 12 మంది నేతల పేర్లు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన 13 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. సీఎం రేవంత్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ లీడర్, ఆ ఎమ్మెల్యేలతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉంటున్నట్టు తెలుస్తున్నది. కబురు పంపిన వెంటనే పార్టీలో చేరేందుకు సదరు ఎమ్మెల్యేలను మానసికంగా సిద్ధం చేసినట్టు సమాచారం. అయితే ఒకరు..ఇద్దరు ఎమ్మెల్యేల చేరికలు కాకుండా ఏకంగా బీఆర్ఎస్ఎల్పీ విలీనం కోసం కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య కోసం కాంగ్రెస్ ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. అందుకే పార్టీ మారేందుకు రెడీగా ఉన్న ఆ 13 మంది ఎమ్మెల్యేలను వెయిటింగ్‌లో పెట్టినట్టు ప్రచారం ఉంది.కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్న 13 మంది ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆ లిస్టులో ఉన్న ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు రేవంత్‌తో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. దీనితో సదరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు ప్రచారం ఉంది. దీనికి తోడు ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీలో కొనసాగడం వల్ల రాజకీయంగా నష్టమని నిర్ణయానికి వచ్చి, పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ మారితే వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతాయనే ఆశతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయినట్టు సమాచారం.అసెంబ్లీలో బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ సీఎల్పీలో విలీనం కావాలంటే ఆ పార్టీకి ఉన్న 38 మంది ఎమ్మెల్యేల్లో 25 మంది పార్టీ మారాలి. అప్పుడే పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. ఇప్పటివరకు ముగ్గురు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మధ్య గద్వాల ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ మారేందుకు రెడీగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 4 కు చేరింది. అయితే పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న 13 మంది ఎమ్మెల్యేలతో కలుపుకుంటే మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 17 కు చేరిందని సీఎంకు క్లోజ్‌గా ఉండే ఓ కాంగ్రెస్ లీడర్ వివరించారు. "విలీనం కోసం మరో 8 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఆ ఎమ్మెల్యేలతో మేం మాట్లాడుతున్నాం. నాలుగైదు రోజుల్లో మిగతా 8 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకుంటారు"అని సదరు లీడర్ అభిప్రాయపడ్డారు. అప్పటివరకు పార్టీ మారేందుకు రెడీగా ఉన్న 13 మంది గులాబీ ఎమ్మెల్యేలతో టచ్‌లో ఉండేందుకు ప్రత్యేకంగా ఒకరికి టాస్క్ అప్పగించినట్టు తెలిసింది.జూలై రెండో వారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించే ఛాన్స్ ఉంది.

## సముద్రంలో నలుగురు గల్లంతు..

# రెండు మృతదేహాలు లభ్యం

**బాపట్ల** బాపట్ల మండలం రామాపురం బీచ్ వద్ద సముద్రంలో మునిగి ఇద్దరు మృతి చెందారు. తేజ , కిశోర్ అనే ఇద్దరు యువకుల మృతదేహాలను వెలికి తీయగా, నితిన్ , అమూల్ రాజు అనే మరో ఇద్దరు సముద్రంలో గల్లంతయ్యారు.ఈ యువకులు ఏలూరు జిల్లా పెదవేగికి చెందిన వారిగా గుర్తించారు. పెదవేగి గ్రామానికి చెందిన నలుగురు యువకులు బాపట్ల రామాపురంలోని బీచ్ కు వెళ్లారు. సముద్రంలో స్నానం చేస్తుండగా నలుగురు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయని, మరో ఇద్దరి ఆచూకీ తెలియాల్సి ఉందని చీరాల డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సోనాక్షి ఇంట పెళ్లి సందడి

బాలీవుడ్ నటులు సోనాక్షి సిన్హా జహీర్ ఇక్బాల్ పెళ్లి చేసుకోబోతున్నారంటూ ఇటీవల జోరుగా ప్రచారం సాగిన సంగతి తెలిసిందే. ఆ రూమర్స్‌పై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. బాలీవుడ్ వర్గాల సమాచారం మేరకు.. సోనాక్షి- ఇక్బాల్‌ల వివాహం ఆదివారం జరగనుందని తెలిసింది.

ఈ నేపథ్యంలో ముంబయిలోని సోనాక్షి ఇంట నిర్వహించిన మెహందీ వేడుక ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ ఫంక్షన్‌కు ఇరు కుటుంబాలు, కొద్దిమంది అతిథులు హాజరైనట్టు సమాచారం. 'డబుల్ ఎక్స్‌ఎల్' సినిమాలో కలిసి నటించిన ఇక్బాల్, సోనాక్షిల మధ్య స్నేహం ఏర్పడింది. తర్వాత అది ప్రేమగా మారింది. తన కుమార్తె వివాహంపై వచ్చిన వార్తలపై ఇటీవల నటుడు శత్రుఘ్న సిన్హా స్పందించారు. 'ఇది నా ఒక్కగానొక్క కుమార్తె జీవితం. ఆమె అంటే నాకు అమితమైన ప్రేమ. నేనే తన బలం అని ఆమె ఎన్నోసార్లు చెప్పింది. తప్పకుండా తన పెళ్లికి వెళ్తా అని తెలిపారు. అంతకుముందు ఓ సందర్భంలో స్పందిస్తూ.. సోనాక్షి-ఇక్బాల్‌ల ప్రయాణం గురించి తనకేమీ తెలియదనడం గమనార్హం.



# కల్కిలో విజయ్ దేవరకొండ కూడా ఉన్నాడా ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం కల్కి. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ఇంకా 5 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ గట్టిగా చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే శుక్రవారం రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ యూట్యూబ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అయితే ఈ కొత్త ట్రైలర్‌లో మాళవికనాయర్?ను చూపించి సర్?ప్రైజ్ ఇచ్చారు మేకర్స్. ఇప్పుడు తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక సాలిడ్ రూమర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ నటిస్తున్నట్లు తెలుస్తుంది. అశ్వథామ(కుంజరం)ను ఎదుర్కొనే పాత్రలో విజయ్ కనిపించబోతున్నట్లు నెట్టింట వార్తలు

# కల్కి ట్రైలర్ చూసి రామ్ ఫిదా



మరో 5 రోజుల్లో ప్రభాస్ కల్కి సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మేకర్స్ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ రిలీజ్ ట్రైలర్‌లో ఓ కొత్తలోకాన్ని ఆవిష్కరించాడు దర్శకుడు నాగ్‌అశ్విన్. ఇప్పటివరకూ వచ్చిన భారతీయ సినిమాలన్నీ ఒకెత్తు.. 'కల్కి 2898' ఒకెత్తు అనేలా ఉంది ఈ కొత్త ట్రైలర్. అయితే ఈ ట్రైలర్ చూసిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫిదా అవ్వడంతో పాటు ప్రశంసల వర్షం కురిపించాడు. అలాగే నెటిజన్లకు ఈ ట్రైలర్‌పై ఒక టాస్క్‌ను ఇస్తూ.. ఒక పజిల్‌ను పోస్ట్ చేశాడు. ఒక సెంటెన్స్ ఇచ్చి అందులో కొన్ని లెటర్స్‌ను మిస్ చేశాడు. ఈ పజిల్‌ను ఎవరైతే ముందుగా ఫిల్ చేస్తారో వాళ్లకి లక్ష రూపాయలను బహుమతిగా ఇస్తానని చెప్పాడు.




# రామోజీలో అనుష్క ఘాటి మూవీ షూటింగ్



కథానాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు కేరాఫ్ స్వీటీ అనుష్క. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా బలమైన పాత్రలు, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో మెప్పించి తెలుగునాట అద్భుతమైన గుర్తింపు పొందారు. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తాజాగా క్రిష్ దర్శకత్వంలో ఆమె 'ఘాటి' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అనుష్క, విక్రమ్ తదితరులపై మార్కెట్ నేపథ్యంలో సాగే పాటను చిత్రీకరిస్తున్నారు. రాజు సుందరం నృత్య దర్శకత్వం వహిస్తున్నారు. అంతే కాదు కీలక సన్నివేశాల చిత్రీకరణకు కూడా దర్శకుడు ఎ÷-లాన చేస్తున్నారు. ఇటీవలే 'కథనార్..' చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది అనుష్క. ఈ సినిమా కూడా చిత్రీకరణ దశలో ఉంది.

# నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్



దర్శకుడు నక్కిన త్రినాథ రావు, రచయిత బెజవాడ ప్రసన్న కుమార్ మళ్ళీ చేతులు కలిపి ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తుండగా, ఇంకొక ప్రధాన పాత్రలో రావు రమేష్ నటిస్తున్నారు. రీతు వర్మ, అన్షు అంబానీ లు సందీప్, రావు రమేష్ పక్కన జోడీగా నటిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పుడు హైదరాబాదులో అవుతోంది. ఇందులో సందీప్ కిషన్, రీతు వర్మ, అన్షు అంబానీ, ఇంకా మరికొంతమంది ఆర్టిస్టులు వున్నారని కూడా తెలిసింది. అయితే ఈ సినిమాకి ఇంతవరకు ఎటువంటి టైటిల్ పెట్టలేదు, ఈ సినిమా అధికారికంగా ప్రకటించినప్పుడు కేవలం ÷ూఐ30 అని మాత్రమే అన్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకి టైటిల్ ఖరారు అయినట్టుగా తెలుస్తోంది. ఇంతకు ముందు నక్కిన త్రినాథ రావు, రవి తేజ కాంబినేషన్ లో 'ధమాకా' సినిమా విజయవంతమై రూ.100 కోట్లకి పైగా కలెక్టు చేసిందని తెలుసు కదా. ఇప్పుడు ఈ సందీప్ కిషన్ సినిమాకి కూడా అలాంటి టైటిల్ ఉంటే బాగుంటుంది అని నక్కిన త్రినాథ రావు, బెజవాడ ప్రసన్న కుమార్ ఇద్దరూ అనుకున్నారు. అందుకే ఈ సినిమాకి 'మజాకా' అని టైటిల్ పెడుతున్నట్టుగా తెలిసింది. ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు, కానీ కొన్ని రోజుల్లో ఈ సినిమా టైటిల్ రివీల్ చెయ్యొచ్చు అని తెలిసింది. రాజేష్ దంద ఈ సినిమాకి నిర్మాత.

# కల్కిలో రోజుకో సర్‌ప్రైజ్

## తెరమీదకు వచ్చిన మాళవికా నాయర్

కల్కి 2898 ఏడీ' చిత్రంలో పలు అతిథి పాత్రలున్నాయని, ఇంతకుముందు వైజయంతీ నెట్‌వర్క్ చిత్రాల్లో సందడి చేసిన కొందరు ఆ క్యారెక్టర్లు ప్లే చేస్తున్నారని ఇటీవల ప్రచారం జరిగింది.

దీనిపై చిత్ర బృందం ఇప్పటివరకూ స్పందించలేదు. కానీ, 'రిలీజ్ ట్రైలర్' లో ఓ హీరోయిన్‌ను చూపించి అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది.

ఆమే మాళవిక నాయర్. గతంలో వైజయంతీ నెట్‌వర్క్ బ్యానర్‌లలో తెరకెక్కిన 'ఎవడే సుబ్రహ్మణ్యం', 'మహానటి'లోను ఆమె కీలక పాత్రలు పోషించి, మెప్పించారు. దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ మూడు చిత్రాల్లో ఆమె నటించడం విశేషం. అదే నెట్‌వర్క్‌లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే'లోనూ ఆమె సందడి చేశారు. ట్రైలర్‌లోని తన లుక్‌ని స్క్రీన్‌షాట్ తీసి, అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా మాళవిక ఆనందం వ్యక్తంచేశారు.

వాటిని తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేస్తూ థ్యాంక్స్ చెప్పారు. కొన్ని రోజుల క్రితం విడుదలైన తొలి ట్రైలర్ ద్వారా ఈ సినిమాలో అలనాటి హీరోయిన్ శోభన ఉన్నారని తెలిసింది. ఆ తర్వాత చిత్ర బృందం అధికారికంగా ప్రకటిస్తూ ఆమె లుక్‌ని షేర్ చేసింది.

విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ ప్రత్యేక పాత్రల్లో కనిపించనున్నారని రూమర్స్ వచ్చాయి. నాగ్ అశ్విన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఎన్నో సర్‌ప్రైజ్‌లుంటాయని తెలిపారు. మరి, ఆయన ఈ రోల్స్ గురించే చెప్పారా, వేరే దాని గురించా? అంటే వేచి చూడాల్సిందే.

ప్రభాస్ హీరోగా రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ మూవీలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్ర ప్రసాద్, దీపికా పదుకొణె, దిశా పటానీ కీలక పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే.

కాశీ, కాంప్లెక్స్, శంబల అనే మూడు ప్రపంచాల చుట్టూ తిరిగే కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది.



# ఫైన్ కాదు హోటల్స్‌ను సీజ్ చేయాలి

## - టీపీసీసీ కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాసరావు

- పురుగుల బిర్యానీ పెడుతున్న ఆల్ఫా హోటల్ ను మూసివేయాలి
- నాణ్యత లేని ఆహారం .. ప్రజల ప్రాణాలతో చెలగాటం
- పాచిపోయిన వాటినే.. పరమ రుచికరంగా తయారు చేస్తున్న హోటల్స్
- ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు ఏవి.?
- హోటల్స్ లో పెంచిన రేట్లు తగ్గించిన నాణ్యత
- ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న హోటల్స్ ను పర్మినెంట్గా సిజ్ చేయండి



**(ఆర్ కె-ప్రశ్న న్యూస్ బ్యూరో 9394334646)**

పైకి చూస్తే రిచ్‌గా కనిపిస్తాయి గ్రేటర్ హైదరాబాద్ లోని హోటల్స్ లోనికి వెళ్లి భోజనం, బిర్యానీ చేశామంటే మన ఆరోగ్యాన్ని మనమే పాడు చేసుకున్నట్లే. ఎందుకంటే ఇటీవల బాధ్యతలు గుర్తుకొచ్చి ఫుడ్ సేఫ్టీ అధికారులు చేస్తున్న దాడులతో భోజన క్రియలు బెంబేలెత్తిపోతున్నారు. హోటల్స్ యజమానులు నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేశారు. కల్తీ ఆహార పదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు. ఇందుకు నిదర్శనం. తాజాగా. కుళ్ళిన చికెన్ బిర్యానీ మటన్ బిర్యానీ, పాచిపోయిన కూరలు, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, ఐస్ క్రీం చూసి భయాందోళనకు గురైనారు భోజనప్రియులు. నాణ్యతను పాటించకుండా, డబ్బు సంపాదనే లక్ష్యంగా, వినియోగదారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న హోటల్స్ ను అధికారులు సీజ్ చేయకుండా కేవలం నామమాత్రంగా ఫైన్ వేసి ప్రజల ప్రాణాలతో అధికారులు సైతం ఆటలాడడం సర్వసాధారణంగా మారింది. గురువారం అధికారులు ఆల్ఫా హోటళ్లలో తనిఖీలు చేపట్టగా షాకింగ్ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతన్న ఆల్ఫా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపుదాడులు చేసి రైడ్స్ చేసి ఆల్ఫా హోటల్ భాగోతం బట్టబయలు చేశారు. లోట్టలేసుకొని లాగించే







భోజన ప్రియుల కళ్లు తెరిపించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అంటే బయట ఫుడ్స్ తినడం మానుకోవాల్సిందే. అల్ఫా హోటల్స్ లో జరుగుతున్న వాస్తవ పరిస్థితిని ప్రజల కళ్లకు కట్టినట్లు చూపించి ఆ హోటల్ పై మెరుపు దాడులు చేసి కేవలం జరిమాన విధించి చేతులు దులుపుకున్నారు అధికారులు. అల్ప హోటల్కు విధించిన లక్ష రూపాయల జరిమానా వాళ్ళ ఒక్కరోజు లాభం కాకపోవచ్చు కానీ డబ్బు సంపాదనకు అలవాటుపడ్డ హోటల్ వ్యాపారులు తిరిగి అదే తరహాలో నాసిరకం ఆహార పదార్థాలు కూలిపోయిన చికెన్ మటన్ కాలం చెల్లిన ఆహార పానీయాలు పదార్థాలతో విరిగి యదేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మన అధికారులు ఒక్కరోజు దాడి చేసి నామమాత్రంగా ఫైన్ వేసి తిరిగి సంవత్సరాల వరకు అటువైపు కన్నెత్తి చూడరని ఆ హోటల్ యజమానులకు తెలుసు అధికారులకు కూడా తెలుసు కానీ ఇటు వ్యాపారులు అటు అధికారులు ఇద్దరు కలిసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు ఇది పాలకులు గమనించి ఇలా నాసిరకం నిబంధనలు పాటించని హోటళ్లను పూర్తిగా సీజ్ చేయాలని టిపిసిసి కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. వినియోగదారుల అవసరాన్ని అవకాశంగా మలుచుకుని రకరకాల ఫ్లేవర్లు కలుపుతూ కష్టమర్ల కడుపుకు ఫుడ్ బదులు పాయిజన్ పెడుతున్నారు హోటల్ యజమానులు. పాచిపోయిన చికెన్ బిర్యాని, మటన్ బిర్యానీ,పురుగులు పడిన చికెన్‌ను ఫ్రై చికెన్‌గా, పాచిపోయిన చికెన్‌ను తందూరి చేసి కష్టమర్లకు వడ్డిస్తున్నారు. ఒక్క చికెనే కాదు, మటన్, చేపలు, రొయ్యలు, రోటీ, ఐస్ క్రీములు ఇలా అన్నీ కల్తీ చేసి వినియోగదారులకు కడుపు నిండా పెడుతూ రోగాల బారిన పడేటట్లు చేస్తున్నారు హోటల్స్ యజమానులు. దొరికితే దొంగ, దొరకనివారు దొర అన్న చందంగా దర్జాగా ఇలా ఆహారం పేరిట హాలాహలాన్ని వడ్డించి బాగా సంపాదిస్తున్నారు హోటల్స్, రెస్టారెంట్ యజమాన్యం. బయటకు వెళ్లి భోజనం చేసేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాచిపోయిన మటన్ చికెన్ బిర్యానీ, కాలం చెల్లిన ఐస్ క్రీం ఇలా చెప్పుకుంటూ పోతే గ్రేటర్ హైదరాబాద్ లోని చాలా హోటల్లో ఇదే దుస్థితి నెలకొన్నది అందుకోసమే కిచెన్ గదిలోకి వినియోగదారులను రావద్దంటూ బోర్డులు ఏర్పాటు చేస్తారు. ఇప్పటినుండి హోటల్లో కిచెన్ గదిలోకి వినియోగదారులు వెళ్లి చూసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని అలాగే దాడులలో నిబంధనలు పాటించని హోటళ్లకు ఫైన్ తో పాటు సంవత్సరం పాటు హోటల్లు సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. హోటల్లో కిచెన్లు చూసి అధికారులే ఉలిక్కి పడుతుంటే ఇక వాటిని నిత్యం తింటున్న ప్రజల పరిస్థితి ఏమిటి..? దీన్ని చూసిన భోజనప్రియులు కల్తీ ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్న హైదరాబాద్ లోని హోటల్స్ ని సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భోజనప్రియులు డిమాండ్ చేశారు.ఈ పూట వంట చేసేందుకు ఓపిక లేదు. ఏదైనా మంచి హోటల్‌కి వెళ్లి భోజనం చేద్దాం.చాలా రోజులు అయింది భార్యాపిల్లలతో కలిసి బయటకు వెళ్లి. ఏదైనా మంచి రెస్టారెంట్‌కు తీసుకువెళ్లాలి. నచ్చిన నాన్‌వెజ్ ఆర్డర్ చేయాలి. ఎప్పుడూ ఇంటివంటేనా. అనేది పేద, మధ్య తరగతి కుటుంబాల్లో అప్పుడప్పుడూ కలిగే ఆశ ఇది. విధుల్లో బిజీగా గడిపేవారు, పనులమీద నగరానికి వచ్చి వెళ్లేవారూ.. కాస్త డబ్బులు ఖర్చయినా సరే.. చికెన్ 65 తినాలి..

మటన్ బిర్యానీ తినాలి.. గోబీ65, మష్రూమ్, ఇలా పన్నీర్ అనేక రకాల భోజనం వంటకాలు తినాలి అనుకోవడం సహజం. అందుకే రెస్టారెంట్లు నిత్యం కిటకిట లాడుతుంటాయి. రకరకాల వెరైటీలు. రంగు.. రుచి.. వాసన.. అబ్బో.. తలచుకోగానే నోరూరుతోంది కదూ.. ఇక్కడ కాస్త రుచి చేస్తే బాగుంటుందని అనుకుంటూ ఉంటారు భోజన ప్రియులు. రద్దీగా ఉండే ఆల్ఫా హోటల్‌లో పాచిపోయిన మటన్ చికెన్ బిర్యానీ, పాచిపోయిన కూరలు, ఐస్ క్రీం వీటిని చూసి ఒక్కసారి ఉలిక్కిపడ్డారు భోజనప్రియులు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి హోటల్ లను ఒక సంవత్సరం పాటు సీజీ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలు రక్షించాలని భోజనప్రియులు, టిపిసిసి కార్యదర్శి ఎం ఆర్ శ్రీనివాసరావు కోరుతున్నారు.

# మహిళపైకి ఒకేసారి ఎగబడిన 15 కుక్కలు

## - మణికొండలో ఒళ్లుగగుర్పొడిచే ఘటన
## - చివరివరకు ధైర్యంగా పోరాటం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో వీధి కుక్కలు రోజు రోజుకు రెచ్చిపోతున్నాయి. అప్పట్లో అంబర్‌పేటలో వీధి కుక్కల దాడిలో ఐదేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన అందుకు సంబంధించిన సీసీ టీవీ దృశ్యాలు ఇప్పటికీ మర్చిపోలేం. ఆ ఘటన గుర్తొచ్చినప్పుడల్లా ఒళ్లు గగుర్పొడవటమే కాకుండా మనసు చివుక్కుమంటుంది. కన్నీళ్లు పెట్టించే ఆ ఘటన తర్వాత నగరంలో వీధి కుక్కల స్వైర విహారానికి సంబంధించి ఎన్నో ఘటనలు వెలుగులోకి వచ్చాయి. కుక్కల దాడుల్లో చాలా మంది చిన్నారులు, పెద్దవాళ్లు గాయపడటమే కాదు కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయిన విషాదకర సందర్భాలూ ఉన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మణికొండలో జరిగిన ఘటన మరోసారి ఉలిక్కిపడేలా చేసింది. మణికొండలో ఓ మహిళపైన ఏకంగా 15 వీధి కుక్కలు ఒకేసారి దాడికి తెగబడ్డాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు సుమారు అరగంటసేపు ఆ మహిళ శునకాలతో పోరాటమే చేసింది. అచ్చంగా సినిమాను తలపించేలా ఉన్న ఆ ఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. చిత్రపూరి కాలనీలో శనివారం (జూన్ 22న) ఉదయం 6 గంటల సమయంలో వాకింగ్ కోసం తన ఇంటి దగ్గర్లోని గ్రౌండ్‌కి స్కూటీపై వెళ్లిన ఓ మహిళ తన వాహనాన్ని పార్క్ చేసి ఒంటరిగా వెళ్తుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు దాడికి ఎగబడ్డాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 15 కుక్కల్న దాడి చేశాయి.ఒక్కసారిగా అన్ని కుక్కలు దాడికి ఎగబడటంతో ఆ మహిళ గుండెలు జారిపోయాయి. చుట్టుముట్టిన ఆ కుక్కలను చూసి వెన్నులో వణుకు పుట్టినా చుట్టుముట్టిన శునకాలను వెళ్లగొట్టేందుకు సాయాశక్తులా ప్రయత్నించింది. రెండు చేతులా వాటిని తరిమికొడుతూ దాడి నుంచి తనను తాను కాపాడుకునేందుకు యత్నించింది. సాయం కోసం అరుస్తూనే ప్రాణాలు కాపాడుకునేందుకు ధైర్యంగా వాటితో సుమారు అరగంటసేపు పోరాటం చేసింది. మధ్యలో ఆ మహిళ్ల ఒక్కసారిగా కుప్పకూలిపోగా ఆమెపైకి కుక్కలు గుంపుగా ఎగబట్టాయి. అయినా సరే ఆమె క్షణాల్లోనే ధైర్యాన్ని కూడగట్టుకుని మళ్లీ వాటిపై యుద్ధం కొనసాగించింది. ఎంతసేపు వెళ్లగొట్టినా ఆ కుక్కలు దూరం వెళ్లినట్టే వెళ్లి మళ్లీ ఆమెపైకి వస్తున్నాయి. గాండ్రిస్తూ పైపైకి వస్తున్నాయి. అయినా ధైర్యాన్ని కోల్పోకుండా, గాయాలైనా పట్టించుకోకుండా ఆమె వాటితో పోరాడింది. చివరికి ఆ ప్రాంతానికి స్కూటీపై ఓ అబ్బాయి రాగా అదే సమయంలో మరో కారు కూడా రావటంతో అక్కడి నుంచి ఆ కుక్కలు వెనుదిరిగాయి. కుక్కలతో పోరాటంలో చివరికి ఆ మహిళే పైచేయి సాధించింది. చిన్న చిన్న గాయాలు మినహా ఆమెకు పెద్దగా గాయాలు కాకపోవటం ఊపిరిపీల్చుకునే అంశం. కుక్కల దాడి వాటితో ఆమె పోరాటానికి సంబంధించిన సీసీకెమెరా వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలు చూసిన నెటిజన్లు కుక్కల విషయంలో అధికారులపై మండిపడుతూనే శునకాల దాడిని ఎదుర్కొన్న ఆమె ధైర్యాన్ని మెచ్చుకుంటున్నారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త స్పందిస్తూ మరో వీడియో విడుదల చేశారు. కుక్కలు దాడి చేసింది తన భార్యపైనే అయినా ఇలాంటి ఘటనలు ప్రతి ఒక్కరికి ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. తాము కూడా ఇంట్లో రెండు కుక్కలకు పెంచుకుంటున్నామని పేర్కొన్న ఆయన వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారికి కీలక సూచన చేశారు. కుక్కలపై ప్రేమ ఉంటే ఒకటో రెండో కుక్కలను ఇంటికి తీసుకెళ్లి పోషించాలని అలా కాదని ఆహారం మిగిలిందని చెప్పి వీధుల్లో కుక్కలకు పెడితే అవి గుంపులు గుంపులుగా మారి ఇలా దాడులు చేస్తున్నాయని వివరించారు. తన భార్య పెద్దదే కాబట్టి ఆ కుక్కల దాడిని ధైర్యంగా ఎదుర్కొందని ప్రాణాలతో బయటపడిందని అదే స్థానంలో వేరే చిన్నపిల్లలు ఉండి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు. ప్రాణాలతో చూసేవారిమా అని నిలదీశారు. కాబట్టి మానవత్వంతో ఆలోచించి వీధి కుక్కల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో అధికారులు కూడా ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు ఇంకేవరికీ జరగకుండా చూడాలని కోరారు. వీధి కుక్కల దాడులు ఎన్ని జరగుతున్నా తమకేమీ పట్టనట్టున్న అధికారులు ఈ ఘటనను చూసైనా తమ అలసత్వాన్ని వదలాలని నెటిజన్లు తిట్టిపోస్తున్నారు. ఇప్పటికైనా వీధి కుక్కలను నివారించే ప్రయత్నం చేసి జనాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. రోడ్డుపై ఒంటరిగా నడవాలన్నా చేతుల్లో ఏవైనా ఆహారపదార్థాలు పట్టుకెళ్లాలన్నా రాత్రుళ్లో బండ్ల మీద వెళ్లాలన్నా వణికిపోవాల్సిన పరిస్థితి ఉందని ఇకనైనా అధికారులు మొద్దు నిద్రమాని కళ్లు తెరవాలని ఘాటుగా స్పందిస్తున్నారు.

# వచ్చే నెల నుంచి మహాలక్ష్మి మహిళలకు 2,500

## - చిన్న రేషన్ కార్డు ఉన్న మహిళలకే ప్రాధాన్యత - కుటుంబంలో ఒక్కరికే ఈ అవకాశం.?
## - పథకం సద్వినియోగం అయ్యేటట్లు అధికారుల కసరత్తు

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** గతేడాది అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికా రంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇప్పటికే కొన్ని అమలు చేస్తుండగా మరికొన్నింటినీ అమలు చేసేందుకు ఆఫీసర్లు విధివిధానాలపై కసరత్తు చేస్తున్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో మహి ళలకు పెద్దఎత్తున ప్రాధాన్య త కల్పించారు. వీటిలో మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 జమ చేస్తామని ప్రకటించారు. విశ్వసనీయమైన సమా చారం మేరకు ఈ స్కీంను జూలై నెల నుంచి ప్రారంభిం చనున్నట్లు తెలిసింది. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ త్వరలో ఈ స్కీమ్ ప్రారంభిస్తామని పలు సందర్భాల్లో పేర్కొన్న సంగతి విదితమే. ఈ పథకం అమలుకు సంబంధించి అధికారులు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళా అకౌంట్లో నెలనెలా రూ.2,500 జమ కానున్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి పెన్షన్లు పొందని కుటుంబా ల్లోని మహిళలకు మాత్రమే నగదు అందేలా నిబంధన లు తీసుకొస్తున్నట్టు సమా చారం. ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారికి ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది. దరఖాస్తుదారు తెలంగాణ నివాసియై వుండాలి. తప్పనిసరిగా కుటుంబానికి స్త్రీ యాజమని అయి ఉండాలి. అలాగే బీపీఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలి. దరఖాస్తుదారు తప్పని సరిగా వివాహం చేసుకోవా లి. ఒక కుటుంబం నుంచి ఒక మహిళ మాత్రమే పథకం ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుంది. దరఖాస్తుదారు కుటుంబం సంవత్సరానికి రెండు లక్షల కంటే తక్కువ కుటుంబ ఆదాయం కలిగి ఉండాలి. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటోంది.ఈ స్కీంపై సీఎం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడమే మిగిలి ఉంది. సమాజంలో మహిళకు సాధికారత, ప్రోత్సాహం అందించడమే 'మహాలక్ష్మి' పథకం లక్ష్యం గా ప్రభుత్వం భావిస్తోంది. స్త్రీని శక్తిమంతం చేయడమే కాకుండా వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేయడం ద్వారా వారి జీవన నాణ్య తను మెరుగుపరు స్తాయనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు, వారి జీవన శైలిని మెరుగుపరచుకోవ డంతో పాటు ఆర్థిక స్థిరత్వా న్ని పొందడం, తద్వారా పేదరికాన్ని తగ్గించొచ్చనే ఆలోచనతో ఈ పథకానికి కాంగ్రెస్ సర్కారు అంకురార్పణ చేసింది.





# అనర్హులు కార్డులు ఉంటే వాపస్ చేయాలి

## - అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
## - మంత్రి పొంగులేటి స్పష్టీకరణ



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** అక్రమంగా, అర్హత లేకున్నా రేషన్ కార్డ్ కలిగివుంటే సరెండర్ చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనర్హులు కార్డుఉల పొందితే అర్హులకు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. అనర్హులైన వారు తప్పుకుంటే మంచిదన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ధనుకులకి కాదు బీదవారి ప్రభుత్వమని, ప్రజలకి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఎవరైనా అధికారులు ఎక్కువ చేస్తే నా పాలనలో ట్రాన్స్ఫర్లు ఉండవు డైరెక్ట్గా రిమూవ్ చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకి ఎంత బాధ ఉంటే మీ మీద కంప్లైంట్ చేస్తారు అది అర్థం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని ఆయన అన్నారు. ప్రజాసమస్యలు పట్టించుకోలేని వారిని ప్రభుత్వ ఉపేక్షించబోదని హెచ్చరించారు. అధికారులంతా సక్రమంగా పనిచేయాలని, కబ్జాకు గురైన వాటన్నిటిని బయటకు తీసి పేదోడికి అప్పజెప్పాలని ఆయన సూచించారు. ఇకనైనా ప్రతిపక్షాలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని పొంగులేటి తెలిపారు. మూడేళ్లలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం.. త్వరలోనే రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. రూ.31వేల కోట్లతో రైతుల రుణాలను మాఫీ చేయనున్నామని పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని చెప్పారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588